WANTED

బహుజన వేదిక
తెలుగు జాతీయ దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని
అన్ని జిల్లాలకు మరియు నియోజకవర్గ మండల కేంద్రాలకు
జిల్లా ఇంఛార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.
ఆయా జిల్లాల్లోని మరియు ప్రాంతాలలో రాజకీయాలు,
ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు వ్రాయగల సామర్థ్యం ఉండాలి,
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
వెంటనే సంప్రదించండి
9849805056 | 9494900294



RNI Reg NO: APTEL/2024/ 86898

# బహుజన వేదిక

తెలుగు జాతీయ దినపత్రిక



చదవండి ! చదివించండి !! చందాదారులు కండి !!!

వేదిక చందా వివరాలు



సంవత్సర చందా : రూ. 1800/-
అర్ధ సంవత్సర చందా : రూ. 900/-
ఒక నెల చందా : రూ. 150/-
విడి పత్రిక : రూ. 5/-

వివరాల కొరకు :
9849805056, 9494900294



ANANTHAPURAM I KURNOOL I KADAPA I AMARAVATHI HYDERABAD I VIJAYAWADA I VISHAKAPATNAM I GUNTUR I PRAKASAM I RAJAMANDRI I TADEPALLIGUDEM I KHAMMAM I KARIMNAGAR I I NALGONDA I

సంపుటి : 2 సంచిక : 106 ఆదివారం 30 నవంబర్ 2025 ఎడిటర్ : పి రామాంజనేయ ప్రసాద్ వెల : 5/- పేజీలు : 8 Email : bahujanavedikaap@gmail.com


## రైతన్నల్లారా.. సమస్యలన్నీ

# పరిష్కరిస్తాం

అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని

రాజధాని రైతులంతా ఇక ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపు

అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ అన్ని సమస్యలను పరిష్కరిస్తాం

రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తామని స్పష్టం



**అమరావతి బహుజన వేదిక**

రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని.. ఇందుకు అనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. శనివారం నాడు మీడియాతో సీఎం ఇష్టాగోష్టి నిర్వహించారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రాజధాని రైతులంతా ఇక ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించామని.. కేంద్రంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారని తెలిపారు. - మిగతా3లో



## రేపటినుంచి ఎలాంటి గందరగోళం ఉండదు

- తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు.. ఇకముందు కూడా ఉండబోవు
- కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నాం
- కానీ ఏ విషయం పైనా చర్చించలేదు
- నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ
- భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోంది
- ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

## బీసీల అభ్యున్నతికి

# రూ. 47 వేల కోట్లు

- బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా కూటమి పాలన
- బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు నేతత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోంది
- ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేలా నిర్ణయాలు తీసుకుంటున్నారు
- శాశ్వత రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతిని నిర్వహించేలా ఉత్తర్వులు జారీ
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి బహుజన వేదిక**

బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా పాలన సాగిస్తున్నామన్ని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దొమ్మర సామాజిక వర్గీయులను దొర వంశగా సంభోదించాలని పేర్కొంటూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు ఆ సామాజిక వర్గీయులు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు నేతత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేలా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. వాల్మీకి, వడ్డే ఓబన్న, సర్దార్ గౌతు లచ్చన్న జయంతులను రాష్ట్ర పండుగలుగా నిర్వహించామన్నారు. శాశ్వత రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతిని నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేశామన్నారు. - మిగతా3లో

## ఒక డాక్టర్, మూడు పెళ్లిళ్లు, ఒక ఉగ్రకుట్ర..

### ఢిల్లీ పేలుళ్ల సూత్రధారి షాహీన్ కథ!

- ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల కేసులో మహిళా డాక్టర్ షాహీన్ సయీద్
- రెండు విడాకుల తర్వాత మూడో భర్త ద్వారా ఉగ్రవాదంలోకి
- జైషే మహ్మద్ మహిళా విభాగానికి ఇండియా హెడ్‌గా ఆరోపణలు
- ఆమె ప్రమేయంపై నమ్మలేకపోతున్నామన్న కుటుంబ సభ్యులు







## అది సరికాదు..

### కేంద్రంపై మరోసారి సీఎం స్టాలిన్ ఫైర్

- తమిళనాడు నుంచి కేంద్రానికి ఎక్కువ రెవెన్యూ వెళ్తోంది
- కేంద్రం నుంచి మాత్రం తమిళనాడుకు తక్కువ నిధులొస్తున్నాయి
- రాష్ట్రానికి సంబంధించిన న్యాయమైన డిమాండ్లను కేంద్రం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తుంది





## ఏపీకి కొత్త సీఎస్.. 2026 మార్చి నుంచి బాధ్యతలు

- ఏపీ తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జీ.సాయిప్రసాద్
- 2026 మార్చి 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరణ
- ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్‌కు మూడు నెలల పదవీకాలం పొడిగింపు
- పది మంది డిప్యూటీ కలెక్టర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ మరో ఉత్తర్వు

### దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో

## రెండు రోజులు

# భారీ వర్షాలు

- అప్రమత్తమైన ప్రభుత్వం
- రానున్న రెండు రోజులు వాతావరణం..
- ఇది ప్రస్తుతానికి కారైకల్ కి 120 కి.మీ., పుదుచ్చేరికి 220 కి.మీ., చెన్నైకి 330 కి.మీ దూరంలో కేంద్రీకతమై ఉంది
- కోస్తాతీరం వెంబడి గంటకు 45-65 కిమీ వేగంతో ఈదురుగాలులు
- దిత్వా తుపాను ప్రభావంతో రానున్న రెండు రోజులు దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం




**అమరావతి బహుజన వేదిక**

నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఉత్తర శ్రీలంక మీదుగా కొనసాగుతున్న దిత్వా తుపాను గడిచిన 6 గంటల్లో గంటకు 10 కి.మీ వేగంతో ఉత్తరం వైపుకు కదులుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఇది ప్రస్తుతానికి కారైకల్ కి 120 కి.మీ., పుదుచ్చేరికి 220 కి.మీ., చెన్నైకి 330 కి.మీ దూరంలో కేంద్రీకతమై ఉందని తెలిపారు. తుపాను ఉత్తర-వాయువ్య దిశగా ప్రయాణిస్తూ రేపు తెల్లవారుజామునకు ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దానికి ఆనుకుని ఉన్న దక్షిణకోస్తాంధ్ర తీరాల సమీపంలోకి చేరుకునే అవకాశం - మిగతా3లో



## శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసిన దిత్వా

- 123 మంది దుర్మరణం
- మరో 100 మంది గల్లంతు
- ఆంధ్రప్రదేశ్ దక్షిణ తీరంపై కూడా తుఫాను ప్రభావం చూపనుంది





## వాట్సాప్, టెలిగ్రామ్‌కు కేంద్రం కొత్త రూల్

- వాట్సాప్, టెలిగ్రామ్ వంటి యాప్‌లకు కేంద్రం కొత్త నిబంధనలు
- ఫోన్‌లో యాక్టివ్ సిమ్ కార్డ్ లేకపోతే ఈ సేవలు పనిచేయవు
- ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకే ఈ చర్యలన్న టెలికాం శాఖ
- వెబ్ బ్రౌజర్‌లో ప్రతి 6 గంటలకు ఆటోమేటిక్‌గా లాగౌట్
- నిబంధనల అమలుకు కంపెనీలకు 90 రోజుల గడువు

# వాట్సాప్, టెలిగ్రామ్‌కు కేంద్రం కొత్త రూల్




భారత్‌లో వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్, స్నాప్‌చాట్, షేర్‌చాట్, జియోచాట్, అరట్టై వంటి ప్రముఖ మెసేజింగ్ యాప్‌ల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై ఫోన్‌లో యాక్టివ్ సిమ్ కార్డ్ లేకపోతే ఈ యాప్‌లు పనిచేయకుండా నిబంధనలు తీసుకురావాలని కంపెనీలను ఆదేశించింది. దేశంలో సైబర్ మోసాలను అరికట్టే లక్ష్యంతో తీసుకొచ్చిన "టెలికమ్యూనికేషన్ సైబర్ సెక్యూరిటీ సవరణ నిబంధనలు, 2025"లో భాగంగా ఈ మార్పులు చేశారు. ఈ నిబంధనలను అమలు చేయడానికి యాప్‌లకు 90 రోజుల గడువు విధించారు. కొత్త నిబంధనల ప్రకారం ఈ యాప్‌లు తమ సేవలను వినియోగదారుడి సిమ్ కార్డ్‌తో నిరంతరం అనుసంధానమై ఉండేలా చూసుకోవాలి. అంతేకాకుండా కంప్యూటర్ బ్రౌజర్ల ద్వారా లాగిన్ అయిన వారిని ప్రతి 6 గంటలకు ఒకసారి ఆటోమేటిక్‌గా లాగౌట్ చేయాలని, మళ్లీ క్యూఆర్ కోడ్ ద్వారా ధ్రువీకరించుకున్న తర్వాతే లాగిన్ అవ్వనివ్వాలని టెలికాం శాఖ (డాట్) స్పష్టం చేసింది. దీనివల్ల ప్రతీ సెషన్ యాక్టివ్‌గా ఉన్న సిమ్‌తో ముడిపడి ఉంటుందని, నేరగాళ్లు రిమోట్‌గా యాప్‌లను దుర్వినియోగం చేయడం కష్టమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**ఈ నిర్ణయం ఎందుకంటే..?**

ప్రస్తుతం యాప్‌ను ఇన్‌స్టాల్ చేసే సమయంలో ఒక్కసారి మొబైల్ నంబర్‌ను ధ్రువీకరించుకుంటే చాలు. ఆ తర్వాత సిమ్ కార్డ్‌ను తీసేసినా లేదా డీయాక్టివేట్ చేసినా యాప్ పనిచేస్తూనే ఉంటుంది. ఈ లొసుగును అడ్డం పెట్టుకుని సైబర్ నేరగాళ్లు, ముఖ్యంగా విదేశాల్లో ఉన్నవారు మోసాలకు పాల్పడుతున్నారని, వారిని గుర్తించడం కష్టంగా మారుతోందని ప్రభుత్వం చెబుతోంది. సిమ్ బైండింగ్ ద్వారా యూజర్, వారి నంబర్, డివైజ్ మధ్య సంబంధాన్ని గుర్తించడం సులభమవుతుందని సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అభిప్రాయపడినట్టు 'మీడియా నామా' తన కథనంలో పేర్కొంది. ఇప్పటికే బ్యాంకింగ్, యూపీఐ యాప్‌లలో ఇలాంటి భద్రతా ప్రమాణాలు అమలులో ఉన్నాయి. అయితే, ఈ నిబంధనపై నిపుణుల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. దీనివల్ల మోసాలు కొంతమేర తగ్గే అవకాశం ఉందని కొందరు అంటుండగా, నకిలీ లేదా దొంగిలించిన ఐడీలతో నేరగాళ్లు సులభంగా కొత్త సిమ్‌లను పొందగలరని, కాబట్టి దీనివల్ల ప్రయోజనం పరిమితమేనని మరికొందరు సైబర్ నిపుణులు వాదిస్తున్నారు. ఏదేమైనా ఈ కొత్త నిబంధన వల్ల యూజర్లకు కొన్ని ఇబ్బందులు తప్పకపోవచ్చు.

# విజయ్ గూటికి ఏఐడీఎంకే నేతలు..



**చెన్నై :** మిళనాడు రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది. ఏఐఏడీఎంకే సీనియర్ నేత, తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన కేఏ సెంగోట్టయ్యన్ గురువారం నాడు ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజకం(టీవీకే) పార్టీలో చేరారు. 2026 అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది నెలల ముందు సీనియర్ లీడర్ పార్టీలో చేరడం టీవీకేకు పెద్ద బలంగా మారింది. రాజకీయ భీష్ముడికి విజయ్ స్వాగతం సెంగోట్టయ్యన్‌ను టీవీకే ప్రధాన కార్యాలయంలో పార్టీ కండువా కప్పి విజయ్ సాదరంగా ఆహ్వానించారు. 50 ఏళ్ల అనుభవం ఉన్న రాజకీయ దురందురుడు పార్టీలోకి వచ్చినందుకు విజయ్ హర్షం వ్యక్తం చేసారు. ఎంజీఆర్(ఎంజీ రామచంద్రన్)ను నమ్ముకుని 20 ఏళ్ల చిన్న వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చిన సెంగోట్టయ్యన్.. ఎంజీఆర్, జయలలిత వంటి ఇద్దరు గొప్ప నాయకులకు నమ్మకంగా పనిచేశారని విజయ్ కొనియాడారు. సెంగోట్టయ్యన్ రాజకీయ పరిపక్వత, క్షేత్రస్థాయి అనుభవం టీవీకేకు ఎంతగానో దోహదపడుతుందని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు. మరిన్ని కనుగొనండి అంతర్జాతీయ వార్తల సేవలు వార్తా విశ్లేషణ సినిమా వార్తల సేవలు తెలుగు వార్తా సేవలు గిజ్‌బాట్ వార్తల సేవలు పశ్చిమ తమిళనాడులో పట్టు: సెంగోట్టయ్యన్ ఏఐఏడీఎంకే కంచుకోటగా ఉన్న పశ్చిమ తమిళనాడులోని గౌండర్ కమ్యూనిటీకి చెందిన ప్రభావవంతమైన నాయకుడు. ఆయన ఒక అద్భుతమైన ఎన్నికల వ్యూహకర్తగా పేరు పొందారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం.. 2026 ఎన్నికలకు ముందు టీవీకే తమ క్షేత్రస్థాయి నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నందున, సెంగోట్టయ్యన్‌కు కీలకమైన సంస్థాగత బాధ్యత అప్పగించే అవకాశం ఉంది. అంతేకాకుండా టీవీకే అధికారంలోకి వస్తే, పాలనలో కూడా ఆయనకు భాగస్వామ్యం లభిస్తుందని హామీ ఇవ్వబడింది. ఏఐఏడీఎంకే నుంచి బహిష్కరణకు కారణం జయలలిత మరణం తర్వాత వరుసగా మూడు ఎన్నికల ఓటముల నుంచి పార్టీ కోలుకోవాలంటే అన్ని వర్గాలను ఏకం చేయాలని సెంగోట్టయ్యన్ గట్టిగా వాదించారు. ఏఐఏడీఎంకే నుంచి బహిష్కరించబడిన నాయకులు శశికళ, ఓ.పన్నీర్‌సెల్వం (ఓపీఎస్), టి.టి.వి. దినకరన్‌లను తిరిగి పార్టీలోకి తీసుకోవాలని ఆయన పదేపదే ఎడప్పాడి పళనిస్వామిని కోరారు. ఓ.పన్నీర్‌సెల్వం, శశికళలను కలిసిన తర్వాత పళనిస్వామి మొదట సెంగోట్టయ్యన్‌ను పార్టీ పదవుల నుంచి తొలగించి, ఆ తర్వాత బహిష్కరించారు. తన బహిష్కరణను వ్యతిరేకిస్తూ ఈపీఎస్ పార్టీలో నిరంకుశత్వంగా వ్యవహరిస్తున్నారని సెంగోట్టయ్యన్ విమర్శించారు.

# ఒక డాక్టర్, మూడు పెళ్లిళ్లు, ఒక ఉగ్రకుట్ర..
# ఢిల్లీ పేలుళ్ల సూత్రధారి షాహీన్ కథ!



ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన పేలుళ్ల కేసులో ప్రధాన నిందితురాలిగా 46 ఏళ్ల మహిళా డాక్టర్ షాహీన్ సయీద్ పేరు బయటకు రావడం సంచలనం సృష్టిస్తోంది. ఒక వైద్యురాలు, రెండు విఫలమైన వివాహాలు, కొత్తగా దొరికిన ప్రేమ.. చివరికి ఆమెను ఉగ్రవాదం వైపు ఎలా నడిపించాయో దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. దర్యాప్తు వర్గాల సమాచారం ప్రకారం ఢిల్లీ పేలుళ్ల కేసులో నిందితుడిగా ఉన్న మరో డాక్టర్ ముజమ్మిల్ షకీల్‌ను షాహీన్ 2023 సెప్టెంబర్‌లో వివాహం చేసుకుంది. ఈ బంధమే ఆమెను ఉగ్రవాద ప్రపంచంలోకి లాగిందని అధికారులు భావిస్తున్నారు. లక్నోలో విద్యావంతుల కుటుంబంలో పుట్టిన షాహీన్, అలహాబాద్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసి ఫార్మకాలజీలో స్పెషలైజేషన్ చేసింది.

**మొదటి పెళ్లి, విడాకులు.. రెండో వివాహం**

2003లో ఆమె నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ జాఫర్ హయత్‌ను వివాహం చేసుకుంది. వారికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే, 2012లో వారు విడిపోయారు. "ఆమె చాలా ప్రేమగల వ్యక్తి. తన పిల్లలన్నా, కుటుంబమన్నా ఎంతో ఇష్టం. అలాంటి వ్యక్తి ఇలాంటి పనుల్లో ఉందని నేను అస్సలు ఊహించలేను" అని ఆమె మాజీ భర్త హయత్ ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. విడాకుల తర్వాత ఒంటరితనానికి గురైన షాహీన్, తన ఉద్యోగాన్ని కూడా మానేశారు. ఆ తర్వాత ఘజియాబాద్‌కు చెందిన ఓ వ్యాపారిని రెండో వివాహం చేసుకున్నా అది కూడా ఎక్కువ కాలం నిలవలేదు.

**జూనియర్ డాక్టర్‌తో ప్రేమాయణం.. మూడో పెళ్లి**

ఈ క్రమంలోనే హర్యానాలోని అల్-ఫలాహ్ యూనివర్సిటీలో తన జూనియర్ అయిన కశ్మీరీ డాక్టర్ ముజమ్మిల్ షకీల్ ఆమె జీవితంలోకి ప్రవేశించాడు. వీరి పరిచయం పెళ్లికి దారితీసింది. ఈ సమయంలోనే జైషే మహ్మద్ (%జీవవీ%) మహిళా విభాగం 'జమాత్ ఉల్-మోమినాత్' సభ్యులు ఆమెను సంప్రదించి, ఉగ్రవాద భావజాలం వైపు మళ్లించినట్లు ఏజెన్సీలు గుర్తించాయి. పాకిస్థాన్‌లో మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ నేతృత్వంలోని ఈ విభాగానికి ఇండియాలో షాహీన్‌ను హెడ్‌గా నియమించినట్లు ఆరోపణలున్నాయి.

**షాహీన్ ప్రమేయంపై కుటుంబ సభ్యుల విస్మయం**

ఆమె ప్రమేయంపై కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. "నా కుమార్తె ఇలాంటి చర్యలకు పాల్పడిందని నేను నమ్మలేకపోతున్నాను" అని ఆమె తండ్రి సయ్యద్ అహ్మద్ అన్సారీ ఆవేదన వ్యక్తం చేసినట్లు ఐఏఎన్ఎస్ వార్తా సంస్థ పేర్కొంది. ఈ కేసులో షాహీన్, ఆమె భర్త ముజమ్మిల్ షకీల్‌తో పాటు మరో డాక్టర్ అదీల్ అహ్మద్‌ను అధికారులు అరెస్ట్ చేశారు. ఎర్రకోట వద్ద జరిగిన పేలుళ్లలో 15 మంది మృతిచెందిన విషయం తెలిసిందే.

## రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం మరింతగా పెరుగుతుందా?

చట్టసభలు చేసే బిల్లులను ఆమోదించే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ లకు దువు విధించలేమని ,అది పూర్తిగా రాజ్యాం గవిరుద్ధమని సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం మరింతగా పెరుగుతుందా?లేక రాష్ట్రాలు తమ ఇష్టం వచ్చిన రీతిలో బిల్లులు పాస్ చేయకుండా నియంత్రిస్తుందా అన్నది చర్చనీయాంశమే. ఈ తీర్పుపై వచ్చిన కథనాలన్నిటిని పరిశీలిస్తే ఒక విషయం బోధ పడుతుంది. దేశంలో జరుగుతున్న రాజకీయాలు, గవర్నర్ ల నియామకాల తీరుతెన్నులు మొదలైన వాటి విషయంలో గౌరవ న్యాయ మూర్తులకు కూడా మనసులో ఆవేదన ఉన్నప్పటికీ ,రాజ్యాంగ రీత్యా వారి వారికి గడువు విధించలేమని చెప్పారా అన్న భావన కలుగుతుంది. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రభుత్వం విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపే అవకాశం ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది.బిల్లులపై నిర్ణయం తీసుకోకుండా సుధీర్ఘకాలం గవర్నర్ లు సమయం తీసుకుంటున్నట్లయితే న్యాయ వ్యవస్థ పరిశీలించవచ్చని చెబుతున్నప్పటికీ, అంతిమ అధికారం గవర్నర్ లే అయితే అప్పుడు పెద్దగా ప్రయోజనం ఉంటుందా అన్న సంశయం కలుగుతుంది. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇది ఒక పరీక్షగా కనబడుతోంది. రాష్ట్రపతి పార్లమెంటు, అసెంబ్లీ సభ్యుల ద్వారా ఎన్నికవుతారు.కాని గవర్నర్ లు మాత్రం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఇష్టాలకు అనుగుణంగా నియమితులవుతారు. కొన్నిసార్లు రాజ్ భవన్ లు రాజకీయ నేతల పునరావాలస కేంద్రాలు గా మారుతున్నాయన్న విమర్శలు కూడా లేకపోలేదు. అది కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్నా,లేదా బిజెపి కేంద్రంలో ఉన్నా పెద్ద తేడా లేదనే చెప్పాలి. గవర్నర్ లను అడ్డం పెట్టుకుని కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న రాజకీయ పార్టీ విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నాయన్న విమర్శ ఎప్పటి నుంచో ఉంది. ఈ మద్యకాలంలో కేరళ ల చట్టసభలు చేసే బిల్లులను ఆమోదించే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ లకు దువు విధించలేమని ,అది పూర్తిగా రాజ్యాం గవిరుద్ధమని సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం మరింతగా పెరుగుతుందా?లేక రాష్ట్రాలు తమ ఇష్టం వచ్చిన రీతిలో బిల్లులు పాస్ చేయకుండా నియంత్రిస్తుందా అన్నది చర్చనీయాంశమే. ఈ తీర్పుపై వచ్చిన కథనాలన్నిటిని పరిశీలిస్తే ఒక విషయం బోధ పడుతుంది. దేశంలో జరుగుతున్న రాజకీయాలు, గవర్నర్ ల నియామకాల తీరుతెన్నులు మొదలైన వాటి విషయంలో గౌరవ న్యాయ మూర్తులకు కూడా మనసులో ఆవేదన ఉన్నప్పటికీ ,రాజ్యాంగ రీత్యా వారి వారికి గడువు విధించలేమని చెప్పారా అన్న భావన కలుగుతుంది. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రభుత్వం విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపే అవకాశం ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది.బిల్లులపై నిర్ణయం తీసుకోకుండా సుధీర్ఘకాలం గవర్నర్ లు సమయం తీసుకుంటున్నట్లయితే న్యాయ వ్యవస్థ పరిశీలించవచ్చని చెబుతున్నప్పటికీ, అంతిమ అధికారం గవర్నర్ లే అయితే అప్పుడు పెద్దగా ప్రయోజనం ఉంటుందా అన్న సంశయం కలుగుతుంది. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇది ఒక పరీక్షగా కనబడుతోంది. రాష్ట్రపతి పార్లమెంటు, అసెంబ్లీ సభ్యుల ద్వారా ఎన్నికవుతారు.కాని గవర్నర్ లు మాత్రం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఇష్టాలకు అనుగుణంగా నియమితులవుతారు. కొన్నిసార్లు రాజ్ భవన్ లు రాజకీయ నేతల పునరావాలస కేంద్రాలు గా మారుతున్నాయన్న విమర్శలు కూడా లేకపోలేదు.అది కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్నా,లేదా బిజెపి కేంద్రంలో ఉన్నా పెద్ద తేడా లేదనే చెప్పాలి. గవర్నర్ లను అడ్డం పెట్టుకుని కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న రాజకీయ పార్టీ విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నాయన్న విమర్శ ఎప్పటి నుంచో ఉంది.

## రేపటినుంచి ఎలాంటి గందరగోళం ఉండదు



కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

**కలిసి పనిచేస్తాం: డీకే శివకుమార్**

కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. ఇంతకాలం పార్టీ పెద్దలు తనను వేచి ఉండాలని సూచించడంతో తాను ఎదురుచూస్తున్నానని.. ఇంకొంతకాలం కూడా వేచి ఉండడానికి సిద్ధమేనని అన్నారు.

**కుర్చీ సమరం వేళ.. సిద్ధూ, డీకే బ్రేక్‌ఫాస్ట్ మీట్..!**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

## అది సరికాదు..
## కేంద్రంపై మరోసారి సీఎం స్టాలిన్ ఫైర్



**చెన్నై:** కేంద్రంపై మరోసారి తమిళనాడు సీఎం స్టాలిన్ విరుచుకుపడ్డారు. తమిళనాడును కేంద్రం మోసం చేస్తోందంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. తమిళనాడు నుంచి కేంద్రానికి ఎక్కువ రెవెన్యూ వెళ్తోందని.. కేంద్రం నుంచి మాత్రం తమిళనాడుకు తక్కువ నిధులొస్తున్నాయంటూ కేంద్రాన్ని స్టాలిన్ నిలదీశారు. రాష్ట్రానికి సంబంధించిన న్యాయమైన డిమాండ్లను కేంద్రం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తుందని దుయ్యబట్టారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని గర్వంగా చెప్పుకుంటూ, తమిళనాడు ప్రజల గొంతును బీజేపీ ప్రభుత్వం విస్మరించడం సరైనదేనా? అంటూ స్టాలిన్ ట్వీట్ చేశారు. తమిళనాడు డిమాండ్లు, అవసరాలను లేఖలు, వ్యక్తిగత పిటిషన్లు, శాసనసభ తీర్మానాల ద్వారా తీసుకొని వాటిని వినకపోవడం న్యాయం కాదు. అత్యధిక పన్ను ఆదాయాన్ని ఉత్పత్తి చేసే రాష్ట్రమైన తమిళనాడును మోసం చేయడాన్ని మనస్సాక్షి ఉన్న ఎవరూ అంగీకరించరు. మేము తలవంచం. నిటారుగా నడుస్తాం. రాబోయే పార్లమెంటరీ సమావేశంలో బీజేపీ ప్రభుత్వం.. తమిళనాడు ప్రజా ప్రతినిధులకు సమాధానం చెప్పాలి" అంటూ స్టాలిన్ డిమాండ్ చేశారు.

## శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసిన దిత్వా..



దిత్వా తుఫాను శ్రీలంకను ఉక్కిరిబిక్కిరి చేసింది. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురవడం, కొండచరియలు విరగిపడటం, వరదలు పోటెత్తడం లాంటి ఘటనలతో జనం ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు 123 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. మరో 100 మంది గల్లంతయ్యారు. శ్రీలంక నుంచి ఉత్తర నైరుతి దిశగా తుఫాను కదులుతోంది. భారత దేశం దక్షిణ అంచుకు సమీపంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ దక్షిణ తీరంపై కూడా తుఫాను ప్రభావం చూపనుంది. ఈ నెల 30 నుంచి డిసెంబర్ 4 వరకు తుఫాను కారణంగా ఏపీ దక్షిణ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. అదేవిధంగా తమిళనాడులో కూడా దిత్వా తుఫాను ప్రభావంతో రాగల 48 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని, బలమైన గాలులు వీస్తాయని ఐఎండీ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో చెన్నై విమానాశ్రయం అధికారులు ఇప్పటికే షెడ్యూల్ అయి ఉన్న 54 విమానాలను రద్దుచేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు.

# తిరుమలలో ఏం జరుగుతోంది..

**తిరుమల :** ఆ రెండు కేసులు ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తున్నాయ్. కోట్లాది మంది భక్తుల విశ్వాసం..భక్తుల కొంగుబంగారంగా ఉన్న తిరుమల శ్రీవారి..కొండ చుట్టూ తిరుగుతున్న ఆ రెండు ఇష్యూస్‌పై రచ్చ కంటిన్యూ అవుతోంది. పరకామణి చోరీ కేసు అయితే బిగ్ టర్న్ తీసుకుంది. పరకామణి చోరీ కేసులో నిందితులను ఎప్పుడో గుర్తించారు. అతడి ఆస్తులపై దర్యాప్తు నడుస్తోంది. కీలక సాక్షిగా ఉన్న సతీష్‌కుమార్ అనే అధికారి అనుమానాస్పద మృతి చెందడంతో పరకామని కేసు క్లైమాక్స్‌లో బిగ్ టర్న్ తీసుకున్నట్లు అయ్యింది.ఇక హుండీ చోరీ కేసులో టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని సీఐడీ విచారించింది. ప్రశ్నలు వేసి ఏం జరిగిందనే దానిపై ఆరా తీసింది. పరకామణి చోరీ చేసిన రవికుమార్ ఆస్తుల జప్తులో ఏం జరిగింది.? ఎంత చోరీ జరిగితే..ఎన్ని ఆస్తులు జప్తు చేశారు.? రాజీ కుదర్చిం దెవరు.? ఎవరి ఒత్తిడి వల్ల ఇదంతా చేశారని.? ఆరా తీస్తుంది సీఐడీ. నిందితులతో భూమన, ధర్మారెడ్డి, వైవీసుబ్బారెడ్డికి ఉన్న లింకులపై కూపీ లాగుతోంది. ఈ క్రమంలోనే సంచలనం సృష్టించిన టీటీడీ పరకామణి కేసులో దర్యాప్తును స్పీడప్ చేశారు సీఐడీ అధికారులు. టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని సీఐడీ మూడుసార్లు ప్రశ్నించింది పరకామణిలో దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తిని కాపాడేందుకు గత ప్రభుత్వంలో కీలకమైన వ్యక్తులే దగ్గరుండి వ్యవహారాన్ని నడిపించారని, చివరకు కేసు పెట్టినా కూడా లోక్ అదాలత్‌లో కొట్టేసేలా ఒత్తిడి తెచ్చారని ఆరోపణలున్నాయి. ఇదంతా జరగడానికి కోట్లు చేతులు మారాయనే అభియోగాలు లేకపోలేదు. ఈ క్రమంలో అన్ని కోణాల్లో దర్యాప్తు అధికారులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ కేసు అతిపెద్ద చిక్కుముడిగా మారింది. కీలక సాక్షి లేటెస్ట్‌గా మృతి చెందడంతో కేసు మరింత జఠిలం అవుతోందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయ్. పరకామణి కేసులో కూడా మరోసారి వైవీ సుబ్బారెడ్డికి సీఐడీ నుంచి పిలుపురావడం రకరకాల చర్చకు దారితీస్తోంది.ఇక తిరుమల కల్తీ నెయ్యి కేసు కూడా కొత్త టర్న్ తీసుకుంటోంది. సుప్రీం ఆదేశాలతో ఏర్పాటైన స్పెషల్ సిట్..ఇప్పటికే టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని విచారించింది. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ అప్పన్నను అరెస్ట్ చేసింది. లేటెస్ట్‌గా వైవీ సుబ్బారెడ్డిని కూడా హైదరాబాద్‌లోని ఆయన ఇంట్లో



ప్రశ్నించింది స్పెషల్ సిట్ టీమ్. అయితే 2019 నుంచి 2014 వరకు జరిగిన నెయ్యి సరఫరాపై మాత్రమే ఎందుకు విచారణ చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు వైవీ సుబ్బారెడ్డిపదేళ్లలో నెయ్యి సప్లైపై విచారణ చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. లడ్డూ ఆరోపణలపై పాలీ గ్రాఫ్ పరీక్షకు సిద్దంగా ఉన్నట్లు ప్రకటించిన సుబ్బారెడ్డి..రాజకీయాలకు ఆలయాలను వాడుకుంటున్నారని ఆరోపించారు. స్వామివారి లడ్డూ ప్రసాద విషయంలో తనపై విషప్రచారం చేస్తున్నారని..కల్తీ నెయ్యి వ్యవహారంలో లైడిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమని అంటున్నారు వైవీ సుబ్బారెడ్డి. తనకు కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు ఉండగా..నెయ్యిలో అవినీతి ఎందుకు చేస్తానని ప్రశ్నిస్తున్నారు. పరకామణి విషయంలో ఏం జరిగిందో తనకు తెలియదంటున్న వైవీ సుబ్బారెడ్డి..శ్రీవారి సేవలో నీతి నిజాయితీతో పనిచేశానని చెప్తున్నారు.అటు దర్యాప్తు సంస్థల విచారణ కొనసాగుతుండగానే..ఏపీ ప్రభుత్వం మాత్రం నిందితుల పట్ల కఠినంగా ఉంటామని తేల్చి చెబుతోంది. తప్పుచేసిన వారిని శ్రీవారు వదిలిపెట్టరని..శిక్ష అనుభవించాల్సిందేనని హెచ్చరిస్తోంది. అయితే కల్తీ నెయ్యి కేసులో సిట్..పరకామణి కేసులో సీఐడీ దర్యాప్తు స్పీడప్ అవడం ఉత్కంఠ రేపుతోంది. ఓవైపు విచారణ కొనసాగుతుండగానే..ఓవైపు కల్తీ నెయ్యి..ఇంకోవైపు పరకామణి వ్యవహారంపై.. కూటమి, వైసీపీ మధ్య మాటల యుద్ధం సాగుతోంది.సమయం, సందర్భం దొరికినప్పుడల్లా కూటమి లీడర్లు రియాక్ట్ అవడం..తామేం తప్పు చేయలేదని వైసీసీ లీడర్లు వివరణ ఇచ్చుకుంటుండం..హాట్ టాపిక్‌గా నడుస్తోంది. పరకామణి కేసుతో పాటుకల్తీ నెయ్యి ఇష్యూలో కూడా వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి ఇద్దరు విచారణను ఫేస్ చేస్తుండటం వైసీపీకి హెడెక్‌గా మారింది. భూమన కరుణాకరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి చుట్టూ ఈ రెండు కేసుల విచారణ కొనసాగుతుండటం బర్నింగ్ టాపిక్ అవుతోంది.అయితే ఈ ముగ్గురు వైసీపీ అధినేతకు జగన్‌కు సన్నిహితులు. వైవీ సుబ్బారెడ్డి అయితే జగన్‌కు బాబాయ్ అవుతారు. భూమన వైఎస్సార్ నుంచి జగన్ వరకు వాళ్ల ఫ్యామిలీ వెంట నడిచిన నేత. ఇక ధర్మారెడ్డి వైసీపీ హయాంలో టీటీడీలో అన్నీ తానై వ్యవహరించారు. ఈ ముగ్గురిని కార్నర్ చేసి..జగన్‌ను రాజకీయంగా వీక్ చేయాలని కూటమి కుట్ర చేస్తోందని ఆరోపిస్తోంది వైసీపీ. పరకామణి కేసు..కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో కన్‌క్లూజన్ ఎప్పుడో వేచి చూడాలి మరి

# ఆ మూడు ఆస్పత్రులకు మంచి రోజులు


**గుంటూరు :** ప్రజారోగ్యం, ఆసుపత్రుల అభివృద్ధిపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా మూడు ఏరియా ఆస్పత్రుల అభివృద్ధికి నిధులు కేటాయించింది. పిఠాపురం, మంగళగిరి, చిలకలూరిపేట ఏరియా ఆస్పత్రుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం ఏపీ డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ విభాగానికి 22 కోట్ల 74 లక్షల రూపాయలు అదనపు నిధులు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ కార్యదర్శి నుంచి దీనికి సంబంధించిన ఉత్తర్వులు విడుదల అయ్యాయి.ప్రజారోగ్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం కీలక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రులలో మౌలిక వసతుల కల్పన, అధునాతన వైద్య చికిత్సలు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే మూడు నియోజకవర్గాలకు ఏపీ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. రాష్ట్రంలోని మూడు ఏరియా ఆస్పత్రులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిధులు కేటాయించింది. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ విభాగానికి ఏపీ ప్రభుత్వం ఈ మేరకు రూ.22.74 కోట్లు అదనపు నిధులు కేటాయించింది. మంగళగిరి. పిఠాపురం ఏరియా ఆస్పత్రి , చిలకలూరిపేట ఏరియా ఆస్పత్రుల అభివృద్ధి కోసం ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు ఏపీ వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ ఉత్తర్వులు జారీ చేశారు.మరోవైపు మంగళగిరి ఏరియా ఆస్పత్రి సామర్థ్యం ప్రస్తుతం 30 పడకలు మాత్రమే. ప్రజా అవసరాల నేపథ్యంలో ఈ ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. మంగళగిరి ఏరియా ఆస్పత్రిని100 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని.. ఈ ఆస్పత్రికి అదనంగా 73 పోస్టులు కేటాయించాలని నిర్ణయించారు. ఆ నిర్ణయానికి అనుగుణంగా అదనపు పడకలు, అదనపు పోస్టుల కోసం రూ.52.20 కోట్లు కూడా కేటాయించారు. అలాగే మంగళగిరి ఏరియా ఆస్పత్రిని చినకాకాని వద్ద ఉన్న వైవీసీ క్యాన్సర్




ఆసుపత్రి స్థలంలో నిర్మించాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రి భవనం పాడవటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.మరోవైపు మంత్రి నారా లోకేష్ మంగళగిరి ఏరియా ఆస్పత్రి నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ ఆస్పత్రిని కార్పొరేట్ వసతులతో నిర్మించాలని.. అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులోకి తేవాలని అధికారులకు ఇప్పటికే సూచనలు చేశారు. మంగళగిరి ఏరియా ఆస్పత్రిని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్.. రెండు అంతస్తులో నిర్మిస్తున్నారు.రోగులకు ఉపయోగపడేలా ఆస్పత్రిలో లిఫ్ట్ ఏర్పాటు చేయనున్నారు. విశాలమైన పార్కింగ్ స్థలం కేటాయించనున్నారు. ఈ ఏరియా ఆస్పత్రికి మంగళగిరి నియోజకవర్గం నలుమూలల నుంచి చికిత్స కోసం ప్రజలు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రోగులతో పాటుగా వారి బంధువుల కూడా అసౌకర్యం కలగకుండా వసతి ఏర్పాట్లు చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీనితో పాటుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం ఏరియా ఆస్పత్రికి కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

# అనుభవం కన్నా అడ్డంకులే ఆటంకాలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవాన్ని ఉపయోగించి రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ ఈసారి మాత్రం ఆయనకు అనుభవం కన్నా అడ్డంకులే ఆటంకాలుగా మారే అవకాశాలున్నాయి. నిధుల కొరతతో పాటు సంక్షేమాన్ని అమలు చేయడం కత్తిమీద సాముగా మారింది. ప్రతిపక్షం నుంచి వచ్చే విమర్శలను తిప్పికొట్టాలన్న ప్రయత్నంలో ఆయన ఇచ్చిన హామీలను అమలు చేశామని చెప్పేశారు. మహిళలకు నెలకు పదిహేను వందల రూపాయలు ఆడబిడ్డ పథకం కింద.. నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీని ప్రతిపక్ష వైసీపీ పదే పదే గుర్తు చేస్తుంది.రెండు పథకాలు అమలు చేయాలంటే అంత సులువు కాదు. ఆడబిడ్డ పథకం అమలు చేయాలంటే ప్రభుత్వానికి చెందిన ఆస్తులు అమ్మాల్సిందేనని అచ్చెన్నాయుడు గతంలో చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకోవాలి. అర్హులు ఎందరు? ఎవరికి ఇస్తారన్న దానిపై పథకం క్లిక్ అయ్యేది ఆధారపడి ఉంటుంది. ఏదో కొందరికి ఇచ్చామని మమ అనిపించడానికి వీలులేదు.



మహిళల్లో ఒకరికి వచ్చి పది మందికి పథకం రాకపోతే ఇరవై మంది వ్యతిరేకమవుతారు. నిరుద్యోగ భృతి కూడా అంతే. అది అమలుకు సాధ్యమయ్యే హామీ కాదు. నిరుద్యోగ యువతకు నెలకు మూడు వేల రూపాయలు ఇవ్వాలంటే ఖజానా సరిపోదు. అందుకే చంద్రబాబు ఆచితూచి వ్యవహరిస్తున్నారు.గతంలో సంక్షేమంపై చంద్రబాబు ఎన్నడూ ఇలా టెన్షన్ పడలేదు. ఆయన దృష్టంతా అభివృద్ధిపైనే ఉంది. గత ప్రభుత్వం అప్పులు చేసిందని, విధ్వంసం నుంచి బయటపడేస్తున్నామని చెప్పాలనుకున్నా కుదిరే పని కాదు. ఎందుకంటే ఇప్పటికే రెండేళ్ల సమయం పూర్తయింది. ప్రస్తుతం గ్రౌండ్ చేసిన హామీలను అమలు చేయడానికే అప్పులు చేయాల్సి వస్తుంది. ప్రతి నెల అప్పుల కోసం ఢిల్లీ వైపు చూడాల్సి వస్తుంది. మరొకవైపు రాజధాని నిర్మాణం, పోలవరం పూర్తి చేయడం వంటివి కూడా సవాలుగా మారుతున్న సమయంలో చంద్రబాబు నాయుడు ఈ రెండు పథకాలను అమలు చేయడానికి అవసరమైన నిధులను సమకూర్చుకోవడానికి తలకిందులు తపస్సు చేసినా సాధ్యం కాదన్నది ప్రతిపక్షం ఆలోచన. అందుకే ఆరెండింటిపైనే ఎక్కువగా విమర్శలు చేస్తున్నారు. మరి చంద్రబాబు ఈ రెండు పథకాల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాలి

## ఏపీకి కొత్త సీఎస్.. 2026 మార్చి నుంచి బాధ్యతలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయిప్రసాద్ నియమితులయ్యారు. ఆయన 2026 మార్చి 1వ తేదీ నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవీకాలాన్ని ప్రభుత్వం మరో మూడు నెలల పాటు పొడిగించింది. దీనితో ఆయన 2026 మార్చి 28 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ పొడిగింపునకు సంబంధించి జీవో నంబర్ 2230ను ప్రభుత్వం విడుదల చేసింది. మరోవైపు రాష్ట్రంలో పది మంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228ను ప్రస్తుత సీఎస్ విజయానంద్ విడుదల చేశారు. పరిపాలనాపరమైన ఈ మార్పులపై ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేయడంతో స్పష్టత వచ్చింది.

## బీసీల అభ్యున్నతికి రూ. 47 వేల కోట్లు



-మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలోనే దొమ్మరల ఆత్మగౌరవం పెంపొందించేలా ఆ సామాజిక వర్గీయులు దొర వంశగా పేర్కొంటూ జీవో జారీచేశామన్నారు. బీసీ భవన్ల నిర్మాణానికి నిధులు వెచ్చిస్తున్నామన్నారు. అమరావతిలో అన్నికులాలకు భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సహా గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుత బడ్జెట్‌లో బీసీల అభ్యున్నతి కోసం రూ.47 వేల కోట్లుకు పైగా నిధులు కేటాయించామన్నారు. త్వరలోనే బీసీ కుల వత్తులకు ఆర్థిక దన్ను లభించేలా ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. ఈ పథకం ద్వారా బీసీ కుల వత్తుదారులకు ఆధునిక పరికరాలు అందజేస్తామన్నారు. బీసీ బిడ్డల విద్యకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే బీసీ అభ్యర్థులకు రెండో విడత ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్ ను వచ్చే నెల 14వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇలా అన్నివిధాలా బీసీల అభివద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అంతకుముందు మంత్రి సవితతో దొమ్మర(దొర వంశ సామాజిక వర్గీయులు) మాట్లాడుతూ, దూషణలు, ఘర్షణల సమయంలో తమ కులాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం వల్ల తమ సామాజిక వర్గీయులు ఎంతగానో కుమిలిపోయేవారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇదే విషయం ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ దష్టికి తీసుకొచ్చామన్నారు. అధికారంలోకి రాగానే, దొమ్మరకు బదులు గౌరవప్రదంగా సంభోదించేలా జీవో తీసుకొస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, దొర వంశ(దొమ్మర)గా పేర్కొంటూ కూటమి ప్రభుత్వం జీవో తీసుకురావడంపై వారు హర్షం వ్యక్తంచేశారు. అనంతరం మంత్రి సవితను కలిసిన దొర వంశ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దొర వంశ(దొమ్మర) సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతన్నల్లారా.. సమస్యలన్నీ పరిష్కరిస్తాం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు అడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సీఆర్డీఏ అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. త్వరలోనే ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తామని ప్రకటించారు. రైతు సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ వచ్చిందని.. అయితే తనతో సమావేశం తర్వాత అన్నింటిపైనా స్పష్టత వచ్చిందని వెల్లడించారు. రైతులు కూడా ఆనందంగా ఉన్నారన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించినట్లు చెప్పారు. మునిస్పాలిటీగా అమరావతి మిగిలిపోకుండా మహానగరంగా అభివృద్ధి చెందితే ఎలాంటి ఫలితాలు ఉంటాయో రైతులు అర్థం చేసుకున్నారన్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోందన్నారు. రాజధాని అభివృద్ధి ఇక అన్ స్టాపబుల్ అని స్పష్టం చేశారు. రాజధాని చుట్టపక్కల ప్రాంతాల్లో లేఅవుట్లకు అనుమతుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాగా.. టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న సీఎం.. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అలాగే కొందరికి అక్కడికక్కడే పరిష్కారాలు చూపారు. సీఎంకు వినతులు ఇచ్చేందుకు భారీగా ప్రజలు తరలివచ్చారు. దీంతో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యాలయ సిబ్బంది సీటింగ్ ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబు ఎంతో ఓపిగ్గా ఒక్కొక్కరి వద్దకు వెళ్లి సమస్య తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు.

## దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో రెండు రోజులు భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

ఉందన్నారు. తమిళనాడు-పుదుచ్చేరి తీరప్రాంతం నుండి నైరుతి బంగాళాఖాతం వైపు శనివారం అర్ధరాత్రి నాటికి 60 కి.మీ, రేపు ఉదయానికి 50 కి.మీ, సాయంత్రానికి 25 కి.మీ కనీస దూరంలో కేంద్రీకతమై ఉండే అవకాశం ఉందని వివరించారు. మత్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. కోస్తాతీరం వెంబడి గంటకు 45-65 కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు. ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దిత్వా తుపాను ప్రభావంతో రానున్న రెండు రోజులు దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**రానున్న రెండు రోజులు వాతావరణం..**


ఆదివారం రోజు ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా సోమవారం ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీవర్షాలుబీ కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ( మిగతా జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. హోం,విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి గారి ఆదేశాలనుసారం అత్యవసర సహాయక చర్యల కోసం కడపలో 2 ఎన్డీఆర్ఎఫ్ బందాలు, వెంకటగిరిలో 3 ఎస్డీఆర్ఎఫ్ బందాలు సిద్ధంగా ఉంచామని వెల్లడించారు.

## సంపాదకీయం

# ఎస్ఐఆర్‌పై నిరాసనలు

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. ఈమేరకు దాఖలైన పిటిషన్లపై రెండు రోజులపాటు సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ నిర్వహించి తదుపరి విచారణ డిసెంబర్ 2కు వాయిదా వేసింది. బీహార్ రాష్ట్రంలో ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత ఇప్పుడు 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సవరణ నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ పేరుతో చట్టసభల విధులను ఎన్నికల కమిషన్ తనకు తాను చేపట్టినట్టుగా ఈ కసరత్తు సాగుతోందని, రాజ్యాంగ పరిమితులను దాటి నిర్హేతుకమైన నిబంధనలతో పౌరులపై తీవ్ర భారాన్ని ఎన్నికల కమిషన్ మోపుతోందన్న అభ్యంతరాలు తలెత్తుతున్నాయి. ఓటర్ల అర్హతను నిర్ణయించడానికి 11 పత్రాలు సమర్పించాలని ఎన్నికల కమిషన్ నిబంధన విధించింది. ఏ చట్ట ప్రకారం ఆ నిబంధన విధించారని పిటిషనర్లు నిలదీస్తున్నారు. అటువంటి చట్టాన్ని పార్లమెంట్, లేదా అసెంబ్లీలు మాత్రమే చేయాలని, వాటికి అతీతంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని విమర్శిస్తున్నారు. ఈ ప్రక్రియ ఫోటో ధ్రువీకరణ కోసం కాకుండా పౌరసత్వ తనిఖీ కోసం చేపట్టినట్టు కనిపిస్తోందని ఆక్షేపిస్తున్నారు. బూత్‌స్థాయి అధికారులుగా ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. వారి ద్వారానే పౌరసత్వాన్ని నిర్ధారించడం, ఆ తరువాత ఓటరుగా చేర్చాలో లేదో ఈ విధంగా పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు, లేదా రాజ్యాంగపరమైన విధి బూత్‌లెవెల్ ఆఫీసర్లుకు కట్టబెట్టడం తీవ్ర చర్చనీయాంశంగా సాగుతోంది. మరోవైపు గత ఓటర్ల జాబితాలతో ఇప్పటి నమోదు ఫారాలను పోల్చిచూస్తున్నారు. అప్పటి జాబితాల్లో ఓటరు ఏవైనా పొరపాట్లు చేస్తే ఆ కారణాలతో అతని సంతానానికి ఇప్పుడు ఓటు తిరస్కరించడం ఏమిటని పిటిషనర్లు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు పౌరసత్వానికి ఆధార్‌కార్డు మాత్రమే ప్రామాణికం కాదని సుప్రీం కోర్టు స్పష్టం చేయడం కూడా సమస్యగా మారింది. చొరబాటుదారులు కానీ, ఇక్కడ పనిచేస్తున్న విదేశీయులు కానీ రేషన్ కోసం ఆధార్ కార్డు సంపాదిస్తే వారు మన పౌరులేనని ధ్రువీకరించాలా అని సుప్రీం కోర్టు ప్రశ్నించడం సమంజమే.కానీ చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికంగా ఓటర్లు భావిస్తుంటారు. వారు తమ పౌరసత్వాన్ని నిరూపించుకునే మరే అధికారిక పత్రాలు వారి వద్ద ఉండవు. చాలామంది నిరక్షరాస్యులు కావడంతో ఈ నిబంధనలు వారికి తెలియడం లేదు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల తయారీకి ప్రతిబంధకాలవుతున్నాయి. ఓటరు నమోదు ఫారం 6 లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధారించుకునే అధికారం ఇసికి ఉందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కానీ ఆ నిర్ధారణే సరిగ్గా జరగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. బీహార్‌లో ఏ విధంగా అనేక లోపాలతో ఈ ప్రక్రియ సాగిందో ఇప్పుడు మిగతా రాష్ట్రాల్లోనే అదే తీరులో సాగుతుండటం గమనార్హం. బ్లాక్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్ఒ) అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు నింపిన తరువాత ఆ వివరాలను 2002 2005 ఓటర్ల జాబితాలతో పోల్చిచూడడంలోనే చిక్కులు ఏర్పడుతున్నాయి. బీహార్ డేటా అక్కడి ఎన్నికల ఫలితాలను నాటకీయంగా మార్చలేకపోయినప్పటికీ ఓటర్ల లింగ నిష్పత్తిలో గణనీయమైన తగ్గుదల చూపింది. నిజమైన ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాల కోసం పెనుగులాడుతూనే ఉన్నారు. ఓటర్ల వివరాల నమోదుకు డాక్యుమెంటేషన్ ఈ 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వచ్చే నెలలోగా పూర్తి చేయవలసి ఉంది. బిఎల్‌ఒలు ఇంటింటికీ వెళ్లి పరిశీలించాలన్న నిబంధన కాగితాలపైనే కనిపిస్తోంది. ఓటర్లు స్థానికంగా నివాసం ఉంటున్నట్టు ఇప్పుడు నిరూపించుకోవలసి వస్తోంది. గతంలో ఓటు వేసినా, అప్పటి ఓటర్ల జాబితాలో తన పేరు ఉన్నా సరే ఇప్పుడు పాత రికార్డులతో పనిలేకుండా తాను స్థానికుడిననే చట్టబద్ధతగా నిర్ధారించుకోడానికి రుజువు చూపించక తప్పడం లేదు. ఎన్నికల కమిషన్ చేయవలసిన ఈ బాధ్యతలన్నీ పౌరులపైనే నెట్టేయడం విమర్శలకు దారి తీస్తోంది. ఈ పరిస్థితి వల్ల చివరకు ఓటరు ప్రధాన హక్కులను తొలగించడమే అవుతుంది. ముఖ్యంగా వివాహితులైన మహిళలకు, వలసదారులకు ఇది అగ్నిపరీక్షే. స్థానిక నివాసిని గుర్తించడంలో కఠినంగా నిబంధనలు అమలు చేయాల్సిందేనని కోర్టు కూడా స్పష్టం చేయడంతో గుర్తింపు సమస్య జటిలంగా మారింది. దీన్ని గమనించి నిజమైన ఓటర్లను రక్షించే బాధ్యత పార్టీల ప్రతినిధులపైన, అధికారిక వాలంటీర్లపైన ఉందని కోర్టు సూచించింది. అసలు ఎన్యూమరేషన్ విధానం రాజ్యాంగ సమ్మతి పొందిందా లేదా? సవరించిన జాబితాల్లో తప్పులు సవరించారా లేక అలాగే కొనసాగుతున్నాయా అన్నది కోర్టు వరకు రావడం లేదు. అలాగే ఎన్నికల కమిషన్ కూడా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ సహనంతో ఇంటింటికీ వెళ్లి పరిశీలించే పకడ్బందీ విధానం అనుసరిస్తే కానీ పొరపాట్లు తొలగిపోవు. అలా చేస్తేనే సార్వత్రిక వయోజన ఓటు హక్కును కాపాడగలుగుతారు. అంతేకాకుండా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నకిలీ ఓటర్లను కూడా గుర్తించవచ్చు. ఈ విధంగా ఓటర్ల ప్రాథమిక హక్కును కాపాడడానికి బదులు ఓటర్ల జాబితాలను శుద్ధి చేయడమే ప్రధాన బాధ్యతగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోంది. 'సర్' ప్రక్రియ విస్తరిస్తున్న కొద్దీ విధానపరమైన పర్యవేక్షణకు మించి కోర్టు ఈ ప్రక్రియ రాజ్యాంగ బద్ధత పునాదులను పరిశీలించడం చాలా ముఖ్యం. అదే విధంగా గత కొన్నేళ్లుగా తాము ఓటర్ల జాబితాల్లోనే ఉన్నామని ఓటర్లే స్వయంగా నిరూపించుకోవాలన్న నిబంధన అనుసరించకుండా ఎన్నికల కమిషనే ఆ బాధ్యతను మళ్లీ తీసుకునేలా సుప్రీం కోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి.

# నవయుగ వైతాళికుడు గురజాడ



నవీన యుగపు వైతాళికుడు, మహాకవి, తెలుగు జాతికి భాష, సాహిత్య రంగంలో అత్యాధునిక, అభ్యుదయ మార్గాన్ని చూపించిన మహా మనీషి గురజాడ అప్పా రావు. దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్...అన్న అద్భుత గీతం దేశభక్తిని పెంచినా, 'కన్యాశుల్కం"నాటకం ద్వారా సమాజంలో చిన్నతనపు చేష్టలను ప్రజల ముందుంచినా అది గుర జాడకే చెల్లింది. ఆయన అత్యంత ఆధునికునిగా, రచనలు అన్నిం టిలో పాత బూజును దులిపి, కొత్తదనం అందించే యత్నమే జరిగింది. గురజాడ తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీ కారులలో ఒకరు, హేతువాది. 19 వ శతాబ్దంలోను, 20 వ శతాబ్ది మొదటి దశకం లోనూ ప్రజలందరికీ అర్ధమయ్యే జీవ భాషలో చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందు తున్నాయి. "అభ్యుదయ కవితా పితామహుడు" అని బిరుదు పొందిన అప్పారావు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు. అతనుకు "కవి శేఖర" అనే బిరుదు కూడా ఉంది. గుర జాడ అప్పారావు విశాఖ జిల్లా, రాయవరం (ఎలమంచిలి) లో, మేనమామ ఇంట్లో 1862 సెప్టెంబరు 21న, వెంకట రామ దాసు, కౌసల్యమ్మ దంపతులకు జన్మించారు. గురజాడ అప్పారావు కుటుంబం వారి తాతల కాలంలో కృష్ణా జిల్లా గురజాడ గ్రామం నుండి విశాఖ మండలానికి వలస వచ్చింది. అప్పారావు తండ్రి విజయనగరం సంస్థానంలో పేష్కారుగా, రెవిన్యూ సూపర్వైజరు గాను, ఖిలేదారు గానూ పని చేసారు. తన పదవ ఏట వరకు అప్పారావు చీపురుపల్లిలో చదువు కున్నారు. తర్వాత తండ్రి మరణిం చడంతో, విజయ నగరానికి వెళ్ళారు. ఇక్కడ చాల పేదరికంలో వారాలు చేసుకుంటూ చదువు కొన సాగించారు. ఈ సమయంలో అప్పటి ఎమ్.ఆర్.కాలేజి ప్రిన్సిపాల్ చంద్రశేఖర శాస్త్రి చేరదీసి ఉండ డానికి చోటిచ్చారు. 1882లో మెట్రిక్యులేషను పూర్తిచేసి, తర్వాత 1884లో ఎఫ్. ఎ చేసారు. ఇదే సంవత్సరంలో ఏం.ఆర్. హైస్కూలులో టీచరుగా చేరారు. విజయ నగరంలో బి.ఏ చదువు తున్నపుడు వాడుక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి ఆయనకు సహాధ్యాయి. వారిద్దరూ ప్రాణ స్నేహితులు. 1885లో అప్పా రావు అప్పల నరసమ్మను వివాహం చేసుకున్నారు. ముగ్గురు సంతానం - ఇద్దరు కుమార్తెలూ, ఒక కుమారుడు కలిగారు. అప్పటి కళింగ రాజ్యంగా పేరుపొందిన విజయ నగరంలోనే అప్పారావు నివసించారు. విజయనగర సంస్థాన పూసపాటి గజపతి రాజులతో అతనుకు మంచి సంబంధాలు ఉండేవి. 1887లో విజయనగరం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అతను మొదట ప్రసంగించారు. ఇదే సమయంలో సాంఘిక సేవకై విశాఖ వాలంటరీ సర్వీసులో చేరారు. 1889లో ఆనంద గజపతి డిబేటింగ్ క్లబ్బుకు ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇదే సమయంలో తమ్ముడు శ్యామలరావుతో కలిసి ఆంగ్లంలో పద్యాలు రాసారు. వీరు రాసిన ఆంగ్ల పద్యం సారంగధర, ఇండియన్ లీషర్ అవర్లో చదివి నప్పుడు అందరూ మెచ్చు కున్నారు. అప్పుడే కలకత్తాలో ఉన్న రీస్ అండ్ రోయిట్ ప్రచురణకర్త శ్రీ శంభుచంద్ర ముఖర్జీ విని, అప్పా రావును తెలుగులో రచన చేయడానికి ప్రోత్సహించారు. ఆంగ్లంలో యెంత గొప్పగా వ్రాసినా అది పర భాషేనని, తన మాతృ భాషలో ఇంకా గొప్పగా వ్రాయగలరని ప్రోత్సహించాడు. ఇండియన్ లీషర్ అవర్ ఎడిటరు గుండుకుర్తి వెంకట రమణయ్య కూడా ప్రోత్సహించాడు. 1891లో విజయనగర సంస్థానంలో సంస్థాన శాసన పరిశోధకునిగా గురజాడ నియామకం పొందారు. 1897లో మహారాజా ఆనంద గజపతి చిన్న వ్యాధితో కాలం మృతి చెందాక, మహారాణి అప్పల కొండమాంబకు వ్యక్తిగత కార్యదర్శిగా, 1884లో మహారాజా కాలేజి వారి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా, 1886లో డిప్యూటీ కలెక్టరు ఆఫీసులో హెడ్ క్లర్కుగా, 1887లో కళాశాలలో అధ్యాపకునిగా, 1886లో రాజా వారి ఆస్థానంలో, 1911లో మద్రాసు యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో సభ్యునిగా విధులు నిర్వర్తించారు. గిడుగు రామమూర్తితో కలిసి వాడుక భాషా వ్యాప్తికి ఉద్యమించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కన్యా శుల్కము నాటకాన్ని 1890 ప్రాంతాల్లో పూర్తి వాడుక భాషలో రచించారు. ఆ రోజుల్లో ప్రబలంగా వున్న కన్యా శుల్కము, వేశ్యా వృత్తి వంటి దురాచారాలపై విమర్శ ఈ నాటకానికి కథావస్తువు. 1892లో నాటకపు తొలి ప్రదర్శన జరిగింది. 1897లో కన్యా శుల్కము తొలి కూర్పును మహారాజా ఆనంద గజపతికి అంకితమి చ్చారు. ఇప్పుడు మనకు దొరుకుతున్న కన్యాశుల్కము రెండవ కూర్పును 1909లో రచించారు. 1892లో గురజాడ కన్యా శుల్కము నాటకాన్ని తొలిసారిగా ప్రదర్శించారు. మొదటి ప్రదర్శనకే ఎంతో పేరు వచ్చింది. దీనితో సాహిత్యంలో వాడుక భాష ప్రయోగానికి ఒక రకంగా నాంది పలికింది. సాంఘిక ఉపయోగంతో పాటు రసజ్ఞుల ఆనందానికి కూడా వాడుక భాష వాడవచ్చని ఈ నాటకం నిరూపించింది. దీని విజయంతో, అప్పారావు ఈ ఆలోచన సరళిని అవలంబించి ఇతర సాహిత్య కర్తలను వెదక సాగారు. ఈ సరళికి అతని చిన్ననాటి స్నేహితుడు చీపురు పల్లిలో తన సహాధ్యాయి అయిన గిడుగు రామమూర్తి ముఖ్యుడు. 20వ శతాబ్ది తొలి నాళ్ళలో జరిగిన వ్యవహారిక భాషోద్యమంలో గురజాడ అప్పారావు గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి పోరాటం సలిపారు. వారిద్దరూ కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వ విద్యాలయంలో గ్రాంథిక భాషా వాదులతో అలసట ఎరగకుండా తల పడ్డారు. గిడుగు వాదనా బలానికి, గురజాడ రచనా శక్తి వ్యావహారిక భాషోద్యమానికి వినియోగ పడ్డాయి. వాడుక భాష ప్రయోగానికి వ్యతిరేకి అయిన కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి కూడా ఈ నాటకం సాహితీ విలువలను ప్రశంసించడంతో అప్పారావుకు ఎంతో పేరు వచ్చింది. 1896లో "ప్రకాశిక", అన్న పత్రికను మొదలు పెట్టారు. 1897లో కన్యాశుల్కాన్ని వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు వారు ప్రచురించారు. 1909లో కన్యా శు ల్కం తిరగ రాసారు. 1910లో రాసిన "దేశమును ప్రేమించు మన్నా", అనే దేశభక్తి గీతం ఎంతో ప్రసిద్ధి పొందింది. 1911లో మద్రాసు విశ్వ విద్యాలయం బోర్డు అఫ్ స్టడీస్లో నియమించ బడ్డారు. అదే సంవత్సరంలో, స్నేహితులతో కలిసి ఆంధ్ర సాహిత్య పరిషత్తు ప్రారంభించారు. 1913లో అప్పారావు పదవీ విరమణ చేసారు. అప్పటి నుండి అనారోగ్యంతో బాధ పడేవారు. ఇదే సమయంలో మద్రాస్ విశ్వ విద్యాలయం వారు "ఫెలో"తో గౌరవించారు. చివరికి, 53 సంవత్సరాల వయసులో 1915 నవంబర్ 30 న గురజాడ మరణించారు. ఆయన రచించిన కన్యాశుల్కం నాడు వీధి వీధినా నాటక రూపంలో మారు మ్రోగిపోయింది. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబ నేపథ్యంలో పుట్టి పెరిగిన వ్యక్తిగా, స్త్రీల స్థితిపై సహానుభూతిని చూపటం గురజాడకు సహజమైన పరిణామం. అతి బాల్య వివాహాలూ, నిర్బంధ వైధవ్యాలూ, అతి కఠినమైన నైతిక చట్రాలూ, ఆర్థిక పరాధీనతలతో నలిగి పోతున్న ఆ స్త్రీలకు మద్దతుగా నిలవటాన్ని తన ప్రధాన కర్తవ్యంగా స్వీకరించింది ఆయన సాహిత్యం ముఖ్యంగా కన్యా శుల్కం.125 ఏళ్ల తర్వాత కూడా నేటికీ రంగ స్థలానికి వన్నెలు తెస్తూనే ఉంది. 'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ' గేయ తరంగం మనుషుల మెదళ్లలో దూరి ఆలోచనలు రేకెత్తించింది. 'దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్' అంటూ కొత్త నిర్వచనమిచ్చిన తేజోమూర్తి... 'మంచి అన్నది మాల అయితే ఆ మాల నేనవుతా' అని అంటరాని తనంపై కత్తిదూసిన మానవతా మూర్తి గురజాడ! ఆయన రచనల్లోని పాత్రలు ఒక్కొక్కటి ఒక్కో సంచలనం. తెలుగు నాట సాహితీ విప్లవ ప్రకంపనలు సృష్టించిన శ్రీశ్రీ అంతటి వారే... 'నా అడుగుజాడ గురజాడ' అన్నారు."గురజాడ 1915 లో చనిపోలేదు. అప్పుడే ఆయన జీవించడం ప్రారంభించారు" - దేవులపల్లి "కృష్ణశాస్త్రి... నాదృష్టిలో కవిత్రయమంటే తిక్కన, వేమన, గురజాడ"! - శ్రీశ్రీ... ప్రాచీన భారతీయ సాహిత్యం నుంచి, పాశ్చాత్య సాహిత్యంతో లోతైన పరిచయం దాకా విస్తరించిన అధ్యయనం గురజాడది. ఫ్రెంచ్ విప్లవాన్నీ, సాహిత్యాన్నీ గురించిన అవగాహన, ఇతర దేశాల్లో జరుగుతున్న ప్రజాస్వామిక రాజకీయోద్యమాల గురించి తెలుసుకోవటమూ ఆయన దృష్టిని విశాలం చేశాయి.

# పండితుల పామరులను అలరించిన విశిష్ట శైలి "సిరి వెన్నెలది"

తెలుగు సంగీత సినీ వినీలాకాశంలో మూడున్నర దశాబ్దాల పైగా వేలాది పాటలు రాసిన చేయి తిరిగిన కలం శాశ్వతంగా ఆగి పోయి మూడేళ్లు అయింది. నిమో నియా ( ఊపిరితిత్తుల క్యాన్సర్) కారణంగా హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో నవంబర్ 2021 24న చేరిన సిరివెన్నెల సీతారామ శాస్త్రి నవంబర్ 30 సాయంత్రం ఆరోగ్య పరిస్థితి ఒక్కసారిగా విష మించి ఈ లోకాన్ని వదిలి వెళ్ళిన నేపథ్యం విదితమే.సిరివెన్నెల సీతారామశాస్త్రి అసలు పేరు చంబోలు సీతారామ శాస్త్రి. విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లి మండలంలో మే 20, 1955 వ తేదీన వేద పండితుడు, డా.సి.వి.యోగి, అమ్మాజి (సుబ్బలక్ష్మి)కి జన్మించారు. అనకాపల్లి లోని మున్సిపల్ స్కూల్‌లో పాఠశాల విద్యను పూర్తి చేశారు. ఆంధ్రా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్‌లో చేరి, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువును మధ్యలోనే ఆపేశారు. అనంతరం అనకాపల్లిలోని బీఎస్ఎన్ఎల్ శాఖలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో ఆర్ఎస్ఎస్‌లో చురు కైన పాత్ర పోషించారు. చిన్నతనం నుంచి సందేశాత్మక, దేశభక్తి గీతాలు రాయడం సీతారామ శాస్త్రికి అలవాటు. అనేక కార్యక్రమాల్లో సైతం సొంతంగా పాటలు రాసి అలపించేవారు.1983లో కాకినాడలో జరిగిన ఒక కార్యక్రమంలో సినీ దర్శకుడు కళాతపస్వి కె.విశ్వనాథ్ ను కలిసే అవకాశం కలుగగా, సీతారామ శాస్త్రి ప్రతిభను కె.విశ్వనాథ్ గుర్తించారు. ఆయన చిత్రంలో పాటలు రాసే అవకాశం ఇచ్చారు. సిరివెన్నెల సినిమాలో ఆయన రాసిన పాటలు ఎంతగానో జనాదరణ పొందాయి. అలా ఆ సినిమా పేరే సీతారామశాస్త్రి ఇంటి పేరుగా మారింది. రాసిన తొలి పాట 'విధాత తలపున'కే నంది అవార్డు దక్కించుకున్న ఘనత సీతారామ శాస్త్రికే దక్కిన అరుదైన గౌరవం. మూడున్నర దశాబ్దాల సినీ జీవితంలో 800కు పైగా చిత్రాలలో, సిరివెన్నెల మూడు వేలకు పైగా పాటలు రాశారు. విరించినై బ్రహ్మను నేనై, విర చించితిని = రచించితిని, ఈ కవనం = ఈ కవిత్వం, విపంచినై = వీణనై, వినిపించితిని = వినిపిస్తున్నా, ఈ గీతం =ఈ పాటను అంటూ బ్రహ్మగా కొంగ్రొత్త రచనల పరంపర సృష్టించి, చదువుల తల్లి వీణ సాయంతో వినిపించడం ప్రారంభించిన సిరివెన్నెల సినీ లోకానికి, తెలుగు ప్రేక్షకుల మదిలో నిలిచిపోయే సుమధుర గీతాలెన్నింటినో రాశారు. తెలుగులో ప్రజానీకానికి తెలిసిన, తెలియని సాహిత్య ప్రక్రియలన్నింటినీ పలకరించారు, ప్రజల హృద యాలకు చేర్చారు సిరివెన్నెల. విధాత తలంపున ప్రభవించినది... అంటూ ఆయన రాసిన మొదటి పాటే తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో ఆయనకు స్థానం సంపాదించి పెట్టింది. విధాత తలపున ప్రభవించినది.. సిరివెన్నెల రాసిన



తొలి పాట. చివరిసారిగా.. అఖిల్ నటించిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ చిత్రంలో చిట్టు అడుగు అనే పాట రాశారు. చాలా రకాల పాటలను రాసారు. సంప్రదాయ కవిత్వం దగ్గర నుండి జానపద గీతాల వరకు అన్నింటి లోనూ తన ప్రతిభను నిరూపించు కున్నారు. పండితుల నుండి పామరుల వరకు అందరిని అలరించిన విశిష్ట శైలి ఈయన సొంతం. తన ఉత్తమ విమర్శకు రాలిగా తన భార్య 'పద్మావతి'ని పేర్కొనే సీతారామశాస్త్రి తన గురువుగా శ్రీ వై. సత్యారావు అని చెప్పేవారు.ప్రముఖ తెలుగు, హిందీ చలనచిత్ర దర్శకుడు రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన గాయం తెలుగు సినిమాలో నిగ్గదీసి అడుగు ఈ సిగ్గు లేని జనాన్ని... అని పాట పాడే ప్రభావ శీలమయిన పాత్రలో తను వ్రాసి నటించగా, తను వ్రాసిన పాటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నంది పురస్కారం లభించటం విశేషం. సినీ సాహిత్య రంగంలో చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం సిరివెన్నెల సీతారామశాస్త్రిని పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. ఆయన సినీ కెరీర్‌లో మొత్తం 11 నంది అవార్డులు, నాలుగు ఫిలింఫేర్ అవార్డులు అందు కున్నారు.ఉత్తమ గేయ రచయితగా :1986 సిరివెన్నెల, 1987 - శ్రుతిలయలు, 1988 - స్వర్ణకమలం, 1993 - గాయం, 1994 - శుభలగ్నం, 1995 - శ్రీకారం, 1997 - సింధూరం, 1999 - ప్రేమకథ, 2005 - చక్రం, 2008 - గమ్యం, 2013 - సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిత్రాలలో ఆయన రాసిన పాటలకు , ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నంది పురస్కారాలు, ఆయనకు లభించాయి. 2005 - నువ్వొస్తా నంటే నేనొద్దంటానా, 2008 - గమ్యం - ఎంతవరకు, 2009 - మహాత్మ - ఇందిరమ్మ, 2015 - కంచె దక్షిణాది ఫిల్మ్‌ఫేర్ పురస్కారాలు పొందారు.

# రూ.6,30,000 కోట్ల ఆస్తిని కేవలం రూ.5వేల కోట్లకు దారాదత్తం

**దుష్ట చతుష్టయం ను లై డిటెక్టర్ టెస్టులు చేస్తే నిజాలు బయటకు వస్తాయి**

**హాజరుకాని భట్టి, శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి..**

**ముఖ్యమంత్రి ఒక రియల్టర్‌గా, మంత్రులు మోసగాళ్లలా వ్యవహరిస్తున్నారు**

**హిల్ట్ పాలసీపై చర్చకు పూర్తి ఆధారాల ఫైల్స్‌తో అసెంబ్లీ మీడియా పాయింట్‌కు వచ్చిన బీజేపీ నేత ఏలేటి**



**హైదరాబాద్ :** దుష్ట చతుష్టయానికి లై డిటెక్టర్ టెస్ట్ చేస్తే హిల్ట్ పాలసీలో నిజాలన్నీ బయటకు వస్తయ్ బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హిల్ట్ పాలసీపై చర్చకు రావాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సవాల్ విసిరిన బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పూర్తి ఆధారాలతో శనివారం పలు ఫైల్స్‌తో మీడియా పాయింట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చర్చల కోసం ఏర్పాట్లు చేసి మంత్రి కోసం నిరీక్షించారు. ఈ సందర్భంగా కొంత సేపు హైడ్రామా చోటు చేసుకుంది. రూ.6.30లక్షల కోట్లు కొల్లగొట్టేందుకు రాత్రికి రాత్రే ప్రభుత్వం జీవోను తీసుకువచ్చిందని.. చెప్పినట్లుగానే రుజువు చేసేందుకు అసెంబ్లీలో ఫైల్స్‌కు తీసుకువచ్చానన్నారు. అయితే, చైర్లకు వేసిన మంత్రుల ప్లేర్లను అసెంబ్లీ సిబ్బంది తొలగించారు.దాంతో ఉత్తమ్, భట్టి ఎప్పుడు వస్తారో కనుక్కొని చెప్పాలని సిబ్బందికి చెప్పగా.. తమకు సంబంధం లేదని చెప్పి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ నాయకులకు అవగాహన లేదని చెప్పిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఛాలెంజ్ చేస్తే చర్చకు రాలేదని విమర్శించారు. భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కూడా ఎవరూ రాలేదన్నారు. సబ్ కమిటీ వేస్తే మినిట్స్, దాని విషయాలు బయటప ఎట్టారా? అంటూ ప్రశ్నించారు. దుష్ట చతుష్టయం (భట్టి, శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి) లై డిటెక్టర్ టెస్టులు చేస్తే అవే నిజాలు బయటకు వస్తాయన్నారు. దీనిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేస్తే ఎవరూ రాలేదన్నారు. గతంలో ఇండస్ట్రియల్ కోసం కేటాయించిన భూములను మాయం చేస్తున్నారని.. గతంలో ఎవరికి అలకేట్ చేశారో వాళ్లకే దారాదత్తం చెయ్యడం వెనక ఉద్దేశం ఏంటో ప్రభుత్వం చెప్పాలన్నారు.స్వార్థం కోసం లక్షల కోట్ల ప్రభుత్వ ధనం కొల్లగొడుతున్నారని.. కేంద్ర అధిష్టానానికి కమిషన్ ఇవ్వడం కోసమే ఈ స్కామ్‌కు తెరలేపారని.. దీనిపై బీజేపీ పోరాడుతుందన్నారు. నిజంగా ప్రభుత్వం ప్రజల మేలు కోరేదైతే రూ.6,30,000 కోట్ల ఆస్తిని కేవలం రూ.5వేల కోట్లకు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. రాత్రికి రాత్రే దొంగలా ఎందుకు జీవోను తీసుకువచ్చారని నిలదీశారు. సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంటే సిఫారసు ప్రకారం ఎందుకు ముందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ ఏరియాలో ప్రజలు ఆవాసాలు ఏర్పరచుకుంటే.. అక్కడ ఉన్న కెమికల్ వ్యర్థాల కారణంగా ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఒక రియల్టర్‌గా, మంత్రులు మోసగాళ్లలా వ్యవహరిస్తున్నారని.. ప్రజాస్వామ్యంలో చర్చకు తావివ్వకుండా ప్రజల ఆస్తి కొల్లగొట్టడం అప్రజాస్వామికమన్నారు. హిల్ట్‌పై ఛాలెంజ్ చేస్తే ఎందుకు చర్చకు ఒక్క వ్యక్తి రాలేదని.. అంటే తప్పు ఒప్పుకున్నట్లేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుంభకోణాలపై ప్రశ్నించాలని రాష్ట్రంలోని ఎమ్మెల్యేలను కోరారు.

# విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు పెంచుకోవాలి

**మాజానికి మేలు చేసే సైన్స్ ప్రాజెక్టులను రూపొందించాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ :** ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025- 26 విద్యార్థులు ప్రకృతితో మమేక మవుతూ సమాజానికి మేలు చేసే ఆవిష్కరణలు, ప్రాజెక్టులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక కొత్తపల్లి లోని అల్ఫో ర్స్ ఈ టెక్నో పాఠశాలలో 2025-26 సంవత్సర జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిన, ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రారం భోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత 10 ఏళు ్లగా క్రమం తప్పకుండా మన జిల్లా నుండి సైన్స్ ఎగ్జిబిట్ లు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం, అక్కడి నుండి జాతీయస్థాయికి ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా కరీంనగర్ లో సైన్స్ మ్యూజియం ఉందని, ప్రభుత్వ, ప్రైవేట్ పిల్లలు ఎవరైనా మ్యూజియం సందర్శించవచ్చని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా విద్యార్థులు బాలశాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని కాబట్టి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలియజేశారు. మన దేశం కోసం, మన ప్రజల కోసం ఏం మంచి చేయగలుగుతామో ఆ దిశగా ఆలోచించడమే ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యమన్నారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు కావున ఇప్పటి విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలు, విలువలే భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. వ్యవసాయాభివృద్ధి, ప్లాస్టిక్ నివారణ, పునరుత్పాదక శక్తి, శాస్త్ర సాంకేతికత, నీటి సంరక్షణ, ఆరోగ్యం - పరిశుభ్రత, గణిత నమూనాలు మొదలైన అంశాలలో ఈ విజ్ఞాన మేళ నిర్వహిస్తున్నామన్నారు. మన వనరులను కాపాడుకోవడం, నీరు, ఆహారం, విద్యుత్ శక్తి మొదలైన వాటిని వృధా చేయకపోవడం మన నిత్యజీవితంలో భాగం కావాలన్నారు.విద్యార్థుల విజ్ఞాన శాస్త్ర ఆలోచనలు ప్రపంచ స్థాయిలోనే ఉండాలని ఏమీ లేదని, మన చుట్టూ ఉన్న స్థానిక సమస్యల గురించి ఆలోచించడం, వాటిని గుర్తించడం, వాటి పరిష్కారం దిశగా ఆవిష్కరణలు చేయడం విద్యార్థుల ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. సమస్య పెద్దది కాకముందే గుర్తించి, దాన్ని తొలి దశలోనే పరిష్కరించడం వల్ల దానివల్ల ఏర్పడే దుష్పరిణామాలని తొలగించుకోగలుగుతామని స్పష్టం చేశారు. ప్రకృతిని తల్లిలాగా చూసుకుంటే, ప్రకృతి కూడా మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. ప్రకృతితో మానవ జీవితం అనుసంధా నించబడినప్పుడే నూతన ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి సార్థకత ఉంటుందని ప్రకృతికి అనుగుణంగా జీవన విధానం ఏర్పరచుకొని భవిష్యత్ తరాలకు నూతన ఆవిష్కరణలను అందించాలని సూచించారు.జిల్లా విద్యాశా ఖాధికారి శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నింటి నుంచి ఈ ప్రదర్శనలో భాగస్వా మ్యం ఉండడం సంతోషదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని, ఆలోచనల్‌లో ప్రవర్తనలో వైజ్ఞానికత ఉండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలల్లోని విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలను వినియోగిస్తూ విద్యార్థుల్లో శాస్త్రపరమైన ఆలోచనలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ. భారత ప్రభుత్వం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి, వారిని బాల శాస్త్రవేత్తలుగా రూపొందించడానికి ఇన్స్పైర్ పురస్కారాల పేరుతో అధిక నిధులు వెచ్చిస్తున్నదని, దానిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజం మొత్తం ఇంజనీరింగ్ వైపు, వైద్యరంగం వైపు మాత్రమే కాకుండా విజ్ఞాన శాస్త్రం వైపు కూడా దృష్టి సారించాలని, తద్వారా శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశ శాస్త్ర సాంకేతికతను మరింత ఉన్నత దిశకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు.జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో బాల వైజ్ఞానిక ప్రదర్శన కొరకు మొత్తం 807 సైన్స్ ఎగ్జిబిట్ లు, 126 ఇన్స్పైర్ మనక్ ఎగ్జిబిట్లు వచ్చాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఏడు అంశాల్ని ప్రదర్శనకు పెట్టామని, ప్రతి అంశం నుంచి ఉత్తమంగా వచ్చిన ఒక ప్రదర్శనను రాష్ట్ర స్థాయికి పంపిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్.భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, కొత్తపల్లి మండల విద్యాశాఖాధికారి ఆనందం, అన్ని మండలాల మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

**సాధారణ ప్రసవాలకే మొగ్గు చూపాలి...**

**జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి.**

**పలు స్కానింగ్ సెంటర్ల పరిశీలన..**





**కోరుట్ల :** ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు.శనివారం కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయనగర్భిణీ మహిళలకు సేవలు ఏవిధంగా అందుతున్నాయని,వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలోని సేవలు గురించి గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు.తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆశవర్కర్,ఏఎన్ఎం ,సూపర్ వైసర్ ల పనితీరు గురించి తెలుసుకున్నారు. మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు. గర్భిణీ స్త్రీలను,ప్రసవాలు జరిగిన వారిని కలిసి వసతుల గురించి ఆరాతీశారు.సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఆనంతరం జిల్లా ఉప వైద్యాధికారిపట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్ల తనిఖీ నిర్వహించి నామ్స్ ప్రకారం అన్ని నిబంధనలు పాటించాలని,లింగ నిర్ధారణ పరీక్షల సమయంలో గోప్యత పాటించాలని,అలాంటి గోప్యత పాటించకుంటే చట్టరీత్య కేసులు నమోదు చెస్తామని,వారు శిక్షార్హులేనని ఉప వైద్యాధికారి జైపాల్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ సునీత రాణి, వైద్యురాలు చైతన్య సుధ, విజయలక్ష్మి, ఆర్ఎంవో వినోద్ కుమార్, రమేష్,హెల్త్ ఎడ్యుకేటర్ భూమేష్,శంకర్ సూపర్వైసర్ ధనుంజయ్, నాగభూషన్ ,ఫార్మాసిస్ట్ ఉదయ్ ప్రసాద్,రబ్బానీ రియాజ్, ఏఎన్ఎం లు,ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## కాటసాని వెంకటరెడ్డి నీ ఘనంగా సన్మానించిన నాగార్జున రెడ్డి



**బద్వేలు,నవంబర్ 29: బహుజన వేదిక న్యూస్** పోరుమామిళ్ల శ్రీకృష్ణ శారద డిగ్రీ కళాశాల లో. పోరుమామిళ్ల మండలం.తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ.తోకలపల్లి గ్రామానికి చెందిన కాటసాని వెంకట్ రెడ్డి కి . వారు చేస్తున్న సామాజిక సేవ. కార్యక్రమాలను గుర్తించి హైదరాబాదు రవీంద్ర భారతిలో డాక్టర్ రేటు పట్టా ఇచ్చి నందులకు గాను. మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి శనివారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ. కాటసాని వెంకట్ రెడ్డి సామాన్య రైతు కుటుంబంలో పుట్టి 21 సంవత్సరాలు ఆర్మీలో పని చేయడం జరిగింది. గత 12. సంవత్సరాలుగా . శ్రీరామ సేవా సమితి నీ స్థాపించి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ. బీద విద్యార్థిని. విద్యార్థులకు .పుస్తకాలు బ్యాగులు. అట్టలు. పెన్సిల్లు. ఇవ్వడం. దేవాలయ నిర్మాణాలకు సహాయం చేయడం. కరోనా టైంలో మందులు. నిత్యవసర వస్తువులు.కూరగాయలు. పంపిణీ చేయడం. అన్నదాన కార్యక్రమాలు. చేయడం. అలాగే. బెంగళూరులో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేయడం.కరోనా టైం లో కూడా నిత్యవసర వస్తువులు పంచిపెట్టడం జరిగింది. తనకున్నంతలో పదిమందికి సహాయం చేయాలన్న తపనతో ఆయన సేవలను గుర్తించి. వెంకట్ రెడ్డి గారిని సన్మానించడం జరిగిందని. ఇటువంటివారు .ప్రజలకు నిస్వార్థంగా పనిచేయడం చాలా అరుదుగా ఉంటారని. ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో. కృష్ణ శారద డిగ్రీ కళాశాల అధ్యాపకులు. మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

**ప్రపంచ ప్రముఖులకు ఆహ్వానాలు పంపిన ప్రభుత్వం**

**హైదరాబాద్ :** తరలిరండి ఉజ్వల తెలంగాణలో పాలుపంచుకోండి..” అన్న నినాదంతో ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్కు ప్రపంచంలో పేరొందిన ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, టెక్నాలజీ రంగ నిపుణులు హాజరుకానున్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీ లో జరగనున్న ఈ సదస్సు నిర్వహణకు భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. హైదరాబాద్ చరిత్రలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహించాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రముఖులకు ఆహ్వానాలు పంపించారు. ఇందుకోసం దేశ విదేశాలకు చెందిన దాదాపు 3 వేల మంది ప్రముఖులకు ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లేయర్, ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ డైరెక్టర్ ఎరిక్ స్విడర్, పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్రా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాయల్ ఫ్యామిలీ సభ్యులు, వివిధ కంపెనీల అంతర్జాతీయ స్థాయి సీఈఓలు సదస్సుకు హాజరవుతున్నట్టు ఇప్పటికే సమాచారం పంపించారు. యూఏఈ ఇ రాజవంశానికి చెందిన, ఎమిరేట్స్ గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్స్ డైరెక్టర్ షేఖ్ తారిక్ బిన్ ఫైజల్ అల్ ఖసిమి, రస్ అల్ ఖైమా ప్రతినిధులు, డుయిష్ బోర్సే గ్రూప్ హెడ్ లుడ్విగ్ హింజెల్మన్, , ఎగ్రిషన్ (ఇనితీతిబబతినీని) వ్యవస్థాపక భాగస్వామి విన్సన్ (చితినిబబినీని), మాండయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ గ్రూప్ సీఈఓ బెన్నెట్ నియో తో పాటు పలు టెక్ కంపెనీల సీఈవోలు, పెట్టుబడిదారులు, స్టార్టప్ వ్యవస్థాపకులు ఈ సదస్సులో పాల్గొనడానికి ఇప్పటికే సంసిద్ధతను తెలియజేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ - జాతీయ వృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం ‘తెలంగాణ రైజింగ్ 2047’ దార్శనిక పత్రం తయారు చేసింది. ఆర్థిక వృద్ధి, అన్ని రంగాల ప్రగతి, సంక్షేమం, సాధికారత, సమ్మిళిత వృద్ధి లక్ష్యంగా భవిష్యత్తు తెలంగాణకు రోడ్మ్యాప్ను రూపొందించింది. ఈ లక్ష్యాలను.. ప్రభుత్వం సంకల్పాన్ని ప్రపంచ వేదికపై ప్రదర్శించేందుకు డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ను నిర్వహిస్తున్నాం. తప్పకుండా తరలిరండి..’ అని ముఖ్యమంత్రి పేరిట సందేశంతో ఆహ్వాన లేఖలు పంపించారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో రాజ్యాంగ వారోత్చవాలు.

**జగిత్యాల :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద వారోత్సవాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. శనివారం ఈ వారోత్చవాల్లో భాగంగా వివిధ సంఘాల కు జిల్లా సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రం సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ వివిధ సంఘాల ప్రతినిధులకు రాజ్యాంగం పుస్తకాలు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య ము వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేసినట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంటికి రాజ్యాంగం పుస్తకాన్ని కానుక గా ఇవ్వాలన్నారు. కుటుంబం ను యూనిట్ గా తీసుకొని తల్లి దండ్రులు తమ పిల్లలకు రాజ్యాంగం మీద అవగాహన కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి విద్యార్థి దశ లోనే ప్రజాస్వామ్యం రాజ్యాంగం పైన అవగాహన చైతన్య ము కలిగించాలన్నారు. ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు రాజ్యాంగం ను పాఠ్యంశముగా ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పూసాల అశోక్ రావు, మైనారిటీ నేతలు ఎం. డి. యాకూబ్, పుత్రయ్య, మహిళా జేఏ సీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగనీ జలజ, సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మి, సీనియర్ సిటిజన్స్ కమిటీ జిల్లా మెంబర్ పబ్బా శివానందం,విద్యార్థి జేఏ సి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధోనూరి భూమాచారి, యువజన జేఏ సీ జిల్లా నేతలు కూసరి అనిల్ కుమార్,పంబాల రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 83ప్రతి ఆటో డ్రైవర్ యూనిఫామ్ తప్పకుండా ధరించాలి

**సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్**

**సిద్దిపేట :** క్రమశిక్షణతో నడుచుకునే ఆటో డ్రైవర్లకు సన్మానించడం జరుగు తుంది.చట్ట వ్యతిరేకం కార్యక్రమాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపి సుమన్ కుమార్.ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్, ట్రాఫిక్ నియమాలు, వాహన పత్రాలు, రోడ్డు భద్రత, పార్కింగ్ నియమాలు వంటి అంశాలపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులే స్వయంగా ఆటో డ్రైవర్లకు యూనిఫామ్స్ ధరింపజేయడం పట్టణంలో ప్రత్యేక చర్చనీయాంశ మైంది.90% ఆటో డ్రైవర్లు యూనిఫా మ్‌లో ప్రస్తుతం సిద్దిపేటలో దాదాపు 90 శాతం ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించడం ప్రజల్లో విశేష స్పందన తెచ్చింది. యూనిఫామ్ వలన డ్రైవర్‌ను త్వరగా గుర్తించే సౌలభ్యం, ప్రయాణికులకు భద్రత, ఆటో రంగంలో క్రమశిక్షణ పెంపు వంటి ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తున్నా యి. యూనిఫామ్ ధరించడం వలన డ్రైవర్లు ప్రయాణికులతో అనుచిత ప్రవర్తనకు దూరంగా ఉంటారని అధికారులు తెలిపారు.స్థానిక ప్రజలు ఈ మార్పును ప్రశంసిస్తూ-ఇంతవరకు ఆటో డ్రైవర్లు ఇలా యూనిఫామ్‌తో కనిపించడం ఎప్పుడూ చూడలేదు. ఇప్పుడు అందరూ చక్కగా యూనిఫామ్‌లో కనిపించడం చూసి భద్రతాభావం పెరిగింది” అని అభిప్రాయపడ్డారు.అధికారులు ఒంటరి మహిళలపై అసభ్య ప్రవర్తన చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సిపి విజయకుమార్ ఆదేశాల మేరకు సిద్దిపేటలో ఆటో డ్రైవర్లలో క్రమశిక్షణ తీసుకురావడంలో ట్రాఫిక్ విభాగం చేస్తున్న కృషి అభినందనీయం. యూనిఫామ్ డ్రైవ్‌కి ప్రజలు ఇస్తున్న మంచి స్పందన, ఈ కార్యక్రమం ఎంత ప్రభావవం తంగా ఉందో నిరూపిస్తుంది.

# బిజినెస్

# మరింత సురక్షితంగా డిజిటల్ బ్యాంకింగ్

## ఎలాన్ మస్క్‌తో భారత సీఈఓ పాడ్‌కాస్ట్.. వీడియో వైరల్



జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ పాల్గొన్నారు. త్వరలో టెలికాస్ట్ అయ్యే ఆ ఎపిసోడ్‌కు సంబంధించిన టీజర్‌ను నిఖిల్ కామత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అదికాస్త వైరల్‌గా మారింది. 39 సెకన్ల బ్లాక్ అండ్ వైట్ వీడియో క్లిప్‌లో ఓ ఆఫీస్‌లో నితిన్ కామత్, మస్క్ కాఫీ తాగుతూ.. సరదాగా నవ్వుకుంటున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. వీడియోకు క్యాప్షన్ పెట్టండి అంటూ జెరోధా సహ వ్యవస్థాపకుడు రాసుకొచ్చారు. ఈ వీడియో పోస్ట్ చేసిన కొన్ని గంటల్లోనే మిలియన్ల వీక్షణలు సంపాదించింది. దీంతో వీరు ఏ విషయాల గురించి మాట్లాడుకొని ఉంటారని నెటిజన్ల మధ్య చర్చ మొదలైంది. అయితే వీడియోలో వారి ముఖకవలికలు చూసి.. కొందరు నెటిజన్లు అది ఏఐ వీడియో అయ్యుంటుందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన విషయాలు తెలుసుకోవాలంటే పాడ్‌కాస్ట్ ఎపిసోడ్ టెలీకాస్ట్ అయ్యేవరకు ఆగాల్సిందే. నిఖిల్‌కామత్ నిర్వహించే పాడ్‌కాస్ట్‌లో ఇప్పటివరకు ప్రధాని నరేంద్రమోదీ, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, ప్రముఖ ఔషధ తయారీ సంస్థ బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా, బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేఖని, పారిశ్రామికవేత్త కుమార్ బిర్లా, వెంచర్ క్యాపిటలిస్ట్ వినోద్ ఖోస్లా వంటి అగ్రశ్రేణి వ్యక్తులు పాల్గొన్నారు.

## ఏఐ టూల్స్‌కు విశ్వసనీయత ముఖ్యం




కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతపై నమ్మకం కలిగించడం ఎంతో ముఖ్యమని.. ఒక చిన్న తప్పు జరిగినా ఈ అధునాతన సాంకేతికతపై విశ్వాసం సన్నగిల్లుతుందని క్వాలిటీ ఇంజినీరింగ్ సదస్సు 'క్యూఈ కాంక్లేవ్ 2025'లో వక్తలు హెచ్చరించారు. ఏఐ టూల్స్‌ను పూర్తిగా పరీక్షించి, తప్పులు జరగవని నిర్ధారించుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన ఈ సదస్సులో వివిధ కంపెనీలకు చెందిన దాదాపు 600 మంది ఇంజినీర్లు, సీఎక్స్ఓలు, క్వాలిటీ పరిశోధకులు పాల్గొన్నారు. క్వాలిజీల్ సహవ్యవస్థాపకుడు మధుమూర్తి రోణంకి మాట్లాడుతూ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే ముందు, దాన్ని పూర్తిస్థాయిలో పరీక్షించడానికి టెస్టింగ్ టూల్స్ అవసరమని పేర్కొన్నారు. 'వాలిడేట్' అనే ఏఐ వాలిడేషన్, ట్రస్ట్ ఇంజినీరింగ్ ఫ్రేమ్‌వర్క్‌ను ఆవిష్కరించారు. ఎన్ఐఎస్‌టీకి చెందిన ఏఐ రిస్క్ మేనేజ్‌మెంట్ ఫ్రైమ్‌వర్క్ (ఆర్ఎంఎఫ్), ఐఎస్ఓ/ఐసీఈ 42001 ప్రమాణాలకు అనుగుణంగా దీన్ని తీర్చిదిద్దినట్లు మధుమూర్తి తెలిపారు. వ్యాపార సంస్థలకు ఏఐపై హామీ ఒక్కటే సరిపోదని, విశ్వాసం కల్పించడం అవసరమని ఎవరెస్ట్ గ్రూపు ఉపాధ్యక్షుడు అంకిత్ గుప్తా అన్నారు. సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి రాయ్, పిక్లాడీ సహ వ్యవస్థాపకుడు అవినాష్ తివారీ, బ్రౌజర్‌స్టాక్, కంటెక్ట్స్‌ఏఐ, బ్రాడ్‌రిడ్జ్.. తదతర సంస్థల ప్రతినిధులు మాట్లాడారు.

డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థను మరింత సురక్షితం, సులభతరం చేయడంతో పాటు, ప్రమాణీకరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) సిద్ధమయ్యింది. ఇందుకోసం 'డిజిటల్ బ్యాంకింగ్ ఛానల్స్ ఆథరైజేషన్ డైరెక్షన్స్-2025' పేరుతో కొత్త మార్గదర్శకాలను ప్రకటించింది. 2026 జనవరి 1 నుంచి ఇవి అమల్లోకి వస్తాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) సహా, అన్ని వాణిజ్య బ్యాంకులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, పేమెంట్స్ బ్యాంకులు, ప్రాంతీయ బ్యాంకులకు ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఉంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలను అందించడంలో ఏకరూపత, కఠిన నిబంధనలను తీసుకురావడమే ఈ మార్గదర్శకాల లక్ష్యం. భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థకు ఇది ఒక కొత్త అధ్యాయంగా, ఖాతాదారులకు మరింత భద్రత, సౌకర్యం లభిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.ఆన్‌లైన్ ఛానల్స్ నియంత్రణతో పాటు లావాదేవీల భద్రత మెరుగుపర్చేందుకు ఆర్‌బీఐ ఈ చర్యలు తీసుకుంటోంది. వెబ్‌సైట్లు, మొబైల్ బ్యాంకింగ్ తదితరాలన్నీ ఈ మార్గదర్శకాల పరిధిలోకి వస్తాయి. 2025 చివరికి డిజిటల్ బ్యాంకింగ్ వినియోగదారులు 80 కోట్లకు చేరుకునే అవకాశం ఉందని ఆర్‌బీఐ అంచనా వేసింది.రెండు రకాలుగా...ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలను జనవరి 1 నుంచి రెండు




రకాలుగా పరిగణించనున్నారు. చూడటానికే: ఖాతాదారుకు పరిమిత సేవలు మాత్రమే అందుబాటులో ఉండటం. అంటే, తన ఖాతాలో ఉన్న నగదు నిల్వ చూసుకోవడం, ఖాతా స్టేట్ మెంట్లు తీసుకోవడం లాంటివి. ఈ సౌకర్యం ఎంచుకున్నప్పుడు నిధుల బదిలీకి సంబంధించిన ఏ సేవలకూ ఖాతాదారుడిని బ్యాంకులు బాధ్యత చేయలేవు.లావాదేవీల సౌకర్యం: నిధుల బదిలీ, ఇతర బ్యాంకింగ్ సేవలన్నీ అందుబాటులో ఉండేలా అవకాశం ఉంటుంది.ఈ వర్గీకరణ ద్వారా బ్యాంకులు తమ ఖాతాదారులకు సరైన సేవలను అందించేందుకు తోడ్పడతాయి. ఉదాహరణకు కొత్త వినియోగదారులు ముందుగా 'వ్యూ ఓన్లీ' విధానంలో చేరి, ఆ తర్వాత ట్రాన్సాక్షనల్ సేవలకు మారొచ్చు. దీనివల్ల మోసాలను నివారించేందుకు వీలవుతుంది.బ్యాంకులు అనుమతి తీసుకోవాలి..డిజిటల్ ఛానల్స్‌ను ప్రారంభించాలంటే బ్యాంకులు ఆర్‌బీఐ నిబంధనలను కచ్చితంగా పాటించాలి. దీనికి సంబంధించిన అన్ని అనుమతులూ తీసుకోవాలని ఆర్‌బీఐ పేర్కొంది. సాంకేతికంగా కాస్త వెనకబడిన బ్యాంకులకు ఇది కొద్దిగా సవాలుగానే కనిపిస్తోంది. కానీ, దీర్ఘకాలంలో బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఇది తప్పనిసరి అని ఆర్‌బీఐ పేర్కొంటోంది.ఒత్తిడి చేయొద్దు.. ఖాతాదారుల హక్కులను కాపాడేందుకు మార్గదర్శకాల్లో పలు సూచనలూ ఆర్‌బీఐ చేసింది. ఆన్‌లైన్ ఛానెల్స్‌కోసం రిజిస్ట్రేషన్/ డీరిజస్ట్రేషన్ కోసం ఖాతాదారుల నుంచి స్పష్టమైన అనుమతి తీసుకోవాలి. లావాదేవీలకు సంబంధించి ఎస్ఎం ఎస్/ఇ-మెయిల్ పంపించాలి. షరతులు, నిబంధనలను స్పష్టమైన, సరళమైన భాషలో (ఆంగ్లం, హిందీ, స్థానిక భాషల్లో) అందించాలి. ఛార్జీలు, వివాదాల పరిష్కార విధానాలు, స్టాప్-పేమెంట్ ప్రక్రియలు తదితరాలన్నీ ఉండాలి. డెబిట్ కార్డులు, ఇతర సేవలతో బ్యాంకుల డిజిటల్ ఛానెల్స్‌ను ముడిపెట్టకూడదు. వినియోగదారుడి ఎంపికకే ప్రాధాన్యం ఇవ్వాలి.

## అమెజాన్‌లో 30వేల




ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి భారీ స్థాయి లో ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమవుతోంది. కంపెనీలో సుమారు 30,000 మంది కార్పొరేట్ ఉద్యోగుల కోత ఉండొచ్చు ని సమాచారం. ఇది మొత్తం 3.5 లక్షల కార్పొరేట్ సిబ్బందిలో దాదాపు 10%వాటాను కల్గి ఉంటుంది. 2022 ఈ చర్య హెచ్‌ఆర్ (పీపుల్ ఎక్స్‌పీరియన్స్ అండ్ టెక్నాలజీ), డివైసెస్ అండ్ సర్వీసెస్, ఆపరేషన్స్ విభాగాలపై కరోనా మహమ్మారి సమయంలో అధిక నియామకాలు జరిగాయని, దీంతో ఇప్పుడు వాటిని సమతుల్యం చేసే పనిలో ఉన్నామని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం అమెజాన్‌లో మొత్తం 15.5 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. మరిన్ని కనుగొనండి ఆధ్యాత్మిక కంటెంట్ వ్యాపార వార్తల సేవలు రాజకీయ నాయకుల ఆత్మకథలు జిల్లా వార్తలు సేవ కెరీర్ గైడెన్స్ రాజకీయ విశ్లేషణ పుస్తకాలు రాష్ట్ర వార్తలు సేవ స్థానిక ఎన్నికల సమాచారం సేవలు తెలంగాణ వార్తలు స్థానిక ఈవెంట్ టిక్కెట్లు ఉద్యోగుల తొలగింపు ప్రభావం ఉండే గ్రూప్ మేనేజర్ల కు తెలియజేయగా, మంగళవారం నుండి ఉద్యోగులకు ఇమెయి ల్ నోటీసులు పంపడం ప్రారంభించారు. కంపెనీ సిఇఒ ఆండీ జాస్సీ మాట్లాడుతూ, ఎఐ సాధనాల వినియోగం పెరుగుతుండటంతో పునరావృత పనుల్లో మరిన్ని ఉద్యోగాల కోతలు సంభవించే అవకాశం ఉందని అన్నారు. అదే సమయంలో అమెజాన్ తక్కువ మంది కార్మికులతో గిడ్డంగులను నిర్మించాలనే ప్రణాళికలో ఉంది. 2027 నాటికి 75 శాతం కార్యకలాపాలను ఆటోమేట్ చేయాలని సంస్థ లక్ష్యంగా చేసుకుంది. రోబోలు ప్రతి ఉత్పత్తిపై సుమారు రూ.2.5 వరకు ఆదా చేయగలవని అంచనా. దీంతో కంపెనీ 2025-2027 మధ్య రూ. 1 లక్ష కోట్లు వరకు ఆదా చేసేందుకు అవకాశముందని నివేదికలు చెబుతున్నాయి.

## ఆసియా పవర్ ఇండెక్స్‌లో ప్రధాన శక్తిగా భారత్



ఆసియా పవర్ ఇండెక్స్-2025లో 'ప్రధాన శక్తి' హోదాకు భారత్ చేరుకుందని ఆస్ట్రేలియా సంస్థ లోవీ ఇన్‌స్టిట్యూట్ శుక్రవారం వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌లో మన దేశ ప్రదర్శన ఆధారంగా ఆర్థికాభివృద్ధి, సైనిక సామర్థ్యాల వల్లే, ఈ హోదా లభించినట్లు తెలిపింది. అయితే భారత లక్ష్యాలు, వాస్తవికత మధ్య అంతరాలు ఇప్పటికీ ఉన్నాయని, ఫలితంగా చైనాతో పోలిస్తే పలు పరిమితిలు కొనసాగుతున్నట్లు స్పష్టం చేసింది. ఆసియా దేశాల శక్తి సామర్థ్యాలు, చూపించే ప్రభావం ఆధారంగా వార్షిక ఆసియా పవర్ ఇండెక్స్‌ను నిర్ణయిస్తారు. ఆసియా పవర్ ఇండెక్స్-2024లో 38.1 పాయింట్ల స్కోర్‌తో ఉన్న భారత్.. ఈ ఏడాదిలో 40 పాయింట్లతో ప్రధాన శక్తిగా అవతరించింది. అమెరికా (80.5 పాయింట్లు), చైనా (73.7 పాయింట్లు) తర్వాత భారత్ మూడోస్థానంలో ఉంది. 38.8 పాయింట్లతో జపాన్ నాలుగో స్థానంలో నిలిచింది. ఆర్థిక సామర్థ్యాలు, భవిష్యత్ వనరుల ఆధారంగా భారత్‌కు మూడో స్థానం ఇచ్చారు. ఆర్థిక సామర్థ్యం ర్యాంక్‌ను ఒక స్థానం మెరుగుపరుచుకుని మూడో స్థానానికి చేరుకున్న భారత్, ఈ క్రమంలో జపాన్‌ను వెనక్కి నెట్టింది. అంతర్గత పెట్టుబడులు పెరగడంతో ఆర్థిక సంబంధాల్లో భారత్ 9వ స్థానానికి పెరిగింది.ఆసియా పవర్ ఇండెక్స్ 2025లో భారత ఆర్థిక, సైనిక సామర్థ్యాలు రెండూ పెరిగాయని లోవీ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. రక్షణ వ్యవస్థల్లో భారత్ బలహీనంగా 11వ స్థానంలో ఉంది. క్రితం ఏడాదితో పోలిస్తే మన స్కోరు తగ్గడంతో ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ కంటే రెండు స్థానాలు తగ్గింది.సూచీ ప్రకారం.. పెట్టుబడులను ఆకర్షించడంలో అమెరికా తర్వాత భారత్ నిలిచింది. ఈ క్రమంలో చైనాను అధిగమించింది.

# స్పోర్ట్స్

# రాంచీలో రేపే తొలి వన్డే.. సచిన్ 'ఆల్‌టైమ్ రికార్డు'పై కన్నేసిన కోహ్లీ!

భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్ రేపటి నుంచే మొదలవ్వనుంది. టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌తో పరువు పోగొట్టుకున్న టీమిండియా 50 ఓవర్ల ఫార్మాట్లో విజయంతో మురవాలనే కసితో ఉంది. అనుభవజ్ఞులైన విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ స్క్వాడ్‌తో కలవడం జట్టు బలాన్ని పెంచింది. ఆస్ట్రేలియా గడ్డపై ఆఖరి వన్డేలో దంచేసిన ఈ ద్వయం.. ఇప్పుడు స్వదేశంలోనూ సత్తా చాటాలనే కసితో ఉంది. రాంచీలో ఆదివారం జరుగబోయే తొలి వన్డే కోసం రన్ మెషీన్ విరాట్ సుదీర్ఘ సమయం నెట్స్‌లో చెమటోడ్చాడు. రాంచీలో శతకం సాధించాడంటే ఈ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలతో సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 'ఆల్‌టైమ్ రికార్డు'ను కోహ్లీ అధిగమిస్తాడు. వరల్డ్ క్లాస్ బ్యాటర్ అయిన కోహ్లీ కొత్తగా నిరూపించుకోవాల్సిందేమీ లేదు. కానీ, వచ్చే వన్డే ప్రపంచకప్ ఆడాలంటే ప్రతి మ్యాచ్‌లోనూ నికలడగా రాణించాల్సి ఉంది. ఆసీస్ పర్యటనలో రెండు డకౌట్ల తర్వాత ఆఖరి వన్డేలో అజేయ అర్ధ శతకం బాదిన విరాట్.. ఇప్పుడు స్వదేశంలో చెలరేగిపోవాలనే పట్టుదలతో ఉన్నాడు. రెండేళ్ల క్రితం వన్డే ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్‌పై సూపర్ సెంచరీతో సచిన్ టెండూల్కర్ రికార్డు (49 శతకాలను) సమం చేసిన కోహ్లీ.. దక్షిణాఫ్రికాపై అలాంటి భారీ ఇన్నింగ్స్ ఆడాలని




భారత కెప్టెన్ రాహుల్, కోచ్ గంభీర్ ఆశిస్తున్నారు. సఫారీలపై రాంచీలో విరాట్ సెంచరీ కొడితే వన్డేల్లో అత్యధికసార్లు మూడంకెల స్కోర్ చేసిన ఆటగాడిగా చరిత్రకెక్కుతాడు. ఒకవేళ రాంచీలో 64 పరుగులే చేసినా అతడు ద్వైపాక్షిక వన్డే సిరీస్ లో10 వేల పరుగుల క్లబ్‌లో చేరుతాడు. ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 9,936 రన్స్ ఉండగా.. మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 7,669 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు.

**9 నెలల విరామం తర్వాత**

సొంతగడ్డపై కోహ్లీ ఈ ఏడాది ఫిబ్రవరిలో చివరి వన్డే ఆడాడు. దాదాపు 9 నెలల విరామం తర్వాత తనదైన బ్యాటింగ్‌తో అభిమానులను రంజింపజేసేందుకు సిద్ధమవుతున్నాడీ రికార్డ్ బ్రేకర్. టెస్టు సిరీస్‌లో ఘోర పరాజయంతో డీలా పడిన జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపి.. అదిరే విజయాన్ని కట్టబెట్టాలని కోహ్లీ భావిస్తున్నాడు. అందుకే.. శనివారం నెట్స్‌లో అతడు అన్ని రకాల షాట్లు ఆడుతూ తన ఫుట్‌వర్క్ చాటుకున్నాడు. బ్యాక్‌ఫుట్‌లోనూ సాధన చేసిన కింగ్ కోహ్లీ.. త్రోడౌన్ బంతుల్ని సమర్థంగా ఎదుర్కొన్నాడు. కోహ్లీతో పాటు రోహిత్ శర్మ, కుర్రాడు యశస్వీ జైస్వాల్ సైతం నెట్స్‌లో చెమటోడ్చారు. శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో హిట్‌మ్యాన్‌తో కలిసి యశస్వీ ఇన్నింగ్స్ ఆరంభించనున్నాడు. టీమిండియా స్క్వాడ్ : రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్(కెప్టెన్, వికెట్ కీపర్), రిషభ్ పంత్(వికెట్ కీపర్), రుతురాజ్ గైక్వాడ్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, కుల్దీప్ యాదవ్, నితీశ్ రెడ్డి, హర్షిత్ రానా, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ.

## ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ షెడ్యూల్ విడుదల.. ముంబయి ఇండియన్స్-ఆర్‌సీబీ మధ్య తొలి మ్యాచ్..!

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ షెడ్యూల్ విడుదలైంది. టోర్నీ జనవరి 9న మొదలుకానున్నది. తొలి మ్యాచ్ ముంబయి ఇండియన్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య నవీ ముంబయిలోని డాక్టర్ డీవై పాటిల్ స్టేడియంలో జరుగుతుంది. భారత క్రికెట్ నియంత్రణ బోర్డు నవంబర్ 29న శనివారం ఈ విషయాన్ని ప్రకటించింది. గతంలో నవంబర్ 27న ఢిల్లీలో జరిగిన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మెగా వేలం సందర్భంగా లీగ్ చైర్మన్ జయేష్ జార్జ్ టోర్నమెంట్ తేదీలు, వేదికలను వెల్లడించిన విషయం తెలిసిందే. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మొదటి దశ జనవరి 9 నుంచి జనవరి 17 వరకు నవీ ముంబయిలో జరుగుతుంది. రెండో దశ జనవరి 19 నుంచి ఫిబ్రవరి 5 వరకు వడోదర (బరోడా)లో జరుగుతుంది. ఫైనల్ మ్యాచ్ వడోదరలోనే జరుగుతుంది. లీగ్ దశలో మొత్తం 20 మ్యాచులు జరుగుతాయి. ఎలిమినేటర్ ఫిబ్రవరి 3న జరుగుతుంది. ఆ తర్వాత రెండు రోజుల తర్వాత ఫిబ్రవరి 5న ఫైనల్ జరుగుతుంది. షెడ్యూల్‌లో కేవలం రెండు మాత్రమే డబుల్ హెడర్స్ మ్యాచులు ఉన్నాయి. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం మొత్తం 277 మంది ఆటగాళ్లు వేలానికి అందుబాటులో రాగా.. ఇందులో 67 మంది ఆటగాళ్లను మాత్రమే ఆయా జట్లు కొనుగోలు చేశాయి. ఇందులో




23 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఫ్రాంచైజీలు ప్లేయర్ల కోసం రూ.40.8 కోట్లు ఖర్చు చేశాయి. 2023 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ టైటిల్ నెగ్గా.. 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టైటిల్‌ను ఎగరేసుకొని పోయింది. ఈ సీజన్‌లో ఏ జట్టు ట్రోఫీని నెగ్గుతుందో చూడాల్సిందే. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. రెండు, మూడో స్థానాల్లో ఉన్న జట్లు ఎలిమినేటర్ ఆడాల్సి ఉంటుంది.

## తుదిజట్టులో అతడు తప్పక ఉంటాడు: కెప్టెన్ కేఎల్ రాహుల్




టీమిండియా స్టార్ రిషభ్ పంత్ వన్డే మ్యాచ్ ఆడి ఏడాది దాటిపోయింది. గతేడాది శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో చివరగా ఈ వికెట్ కీపర్ బ్యాటర్ వన్డే బరిలో దిగాడు. టెస్టుల్లో రెగ్యులర్ ఆటగాడిగా బిజీ అయిన రిషభ్ పంత్.. చాన్నాళ్లుగా వన్డే ఫార్మాట్‌కు దూరమయ్యాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 గెలిచిన భారత జట్టులోనూ పంత్‌కు స్థానం దక్కలేదు. అయితే, తాజాగా సొంతగడ్డపై సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు మాత్రం సెలక్టర్లు పంత్‌ను ఎంపిక చేశారు. శుబ్‌మన్ గిల్ గైర్హాజరీలో అతడికే కెప్టెన్ చేస్తారని కూడా భావించగా.. సీనియర్ కేఎల్ రాహుల్ వైపే మేనేజ్‌మెంట్ మొగ్గుచూపింది.

వికెట్ కీపర్‌గా పంత్‌ను ఆడిస్తారా?

ఇక రాహుల్ కెప్టెన్సీలో సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ రాంచీ వేదికగా మొదలుపెట్టనుంది. ప్రొటిస్ జట్టుతో ఆదివారం జరిగే ఈ మ్యాచ్ తుదిజట్టు కూర్పు, పంత్ స్థానం గురించి చర్చ నడుస్తుండగా.. కెప్టెన్ కేఎల్ రాహుల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సౌతాఫ్రికాతో తొలి వన్డేకు ముందు శనివారం మీడియాతో మాట్లాడిన రాహుల్‌కు.. పంత్ గురించి ప్రశ్న ఎదురైంది. వికెట్ కీపర్‌గా పంత్‌ను ఆడిస్తారా? లేదంటే మీరే కీపర్‌గానూ వ్యవహరిస్తారా? అని విలేకరులు రాహుల్‌ను అడిగారు. ఇందుకు బదులిస్తూ.. "రిషభ్ స్పెషలిస్టు బ్యాటర్‌గా ఆడేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

తుదిజట్టులో తప్పక ఉంటాడు

తుదిజట్టులో అతడు తప్పక ఉంటాడు. అయితే, వికెట్ కీపర్‌గా తను ఉంటాడా? లేదా? నేనే ఆ బాధ్యతలు నిర్వర్తిస్తానా అనేది రేపే (ఆదివారం) తెలుస్తుంది" అని రాహుల్ పేర్కొన్నాడు. మొత్తానికి తుదిజట్టులో పంత్‌కు చోటు ఉందని చెప్పి.. అతడి వన్డే రీఎంట్రీని రాహుల్ ధ్రువీకరించాడు. కాగా రెండేళ్లుగా కేఎల్ రాహుల్ వన్డేల్లో టీమిండియా వికెట్ కీపర్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. అయితే, సౌతాఫ్రికాతో సిరీస్‌లో కెప్టెన్సీ చేస్తున్నందున కీపర్‌గా అదనపు భారాన్ని అతడు పక్కనపెట్టే అవకాశం ఉంది. ఇక నవంబరు 29- డిసెంబరు 6 వరకు భారత్- సౌతాఫ్రికా మధ్య మూడు వన్డేల నిర్వహణకు షెడ్యూల్ ఖరారైంది. ఇదిలా ఉంటే.. ప్రొటిస్ జట్టు చేతిలో టెస్టుల్లో టీమిండియా 2-0తో వైట్‌వాష్‌కు గురైన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో పంత్ సహా కీలక బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు.

**సౌతాఫ్రికాతో వన్డేలకు భారత జట్టు**

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్ (కెప్టెన్, వికెట్ కీపర్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ధ్రువ్ జురెల్.




# దిగజారిపోయేలా కనిపిస్తానంటే ఒప్పుకోను

ఊహలు గుసగుసలాడే, సుప్రీం, జై లవకుశ, తొలి ప్రేమ, టచ్ చేసి చూడు.. ఇలా తెలుగులో బోలెడన్ని సినిమాలు చేసింది హీరోయిన్ రాశీఖన్నా.. కానీ, ఈమధ్య తెలుగులో కంటే పరభాషా చిత్రాలతోనే ఎక్కువ బిజీగా ఉంటోంది. ప్రస్తుతం ఈ బ్యూటీ తెలుగులో ఉస్తాద్ భగత్ సింగ్ అనే ఏకైక మూవీ చేస్తోంది. హిందీలో 120 బహదూర్ మూవీతో ఇటీవలే ప్రేక్షకుల్ని పలకరించింది.

అలాంటివాటికి నో

ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బ్యూటీ.. ఒక మెట్టు దిగి చీప్ పాత్రలు చేసే ప్రసక్తే లేదని తెగేసి చెబుతోంది. రాశీ ఖన్నా మాట్లాడుతూ.. దక్షిణాదిన నేను ఎన్నో కమర్షియల్ సినిమాలు చేశాను. ఓ అడుగు ముందుకేసి హిందీలో బలమైన పాత్రల్నే చేయాలనుకున్నాను. కమర్షియల్ సినిమాలు చేయడం ఇష్టమే.. కానీ, దానికి కూడా లిమిట్ ఉంటుంది. ఒక్కో యాక్టర్‌కు ఒక్కో రకంగా పరిమితులు ఉంటాయి. నావరకు వస్తే నన్ను చీప్‌గా చూపించే పాత్రలు చేసేందుకు నేను ఒప్పుకోను. ఆ పాత్ర నేను పెట్టుకున్న నిబంధనలను దాటడంతోపాటు, అందులో నేను మరింత దిగజారిపోయినట్లు కనిపిస్తానంటే మాత్రం వెంటనే నో చెప్పేస్తా.. అని రాశీ చెప్పుకొచ్చింది. ఈ బ్యూటీ తెలుగులో చివరగా 'తెలుసు కదా' సినిమాలో మెప్పించింది.

# బన్నీ గడప ముందు బడా డైరెక్టర్లు



పుష్ప, పుష్ప 2 చిత్రాలలో అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్ అయ్యాడు. అంతకు ముందు వరకు సౌత్ ఇండస్ట్రీకే పరిచయం ఉన్న బన్నీ..పుష్ప చిత్రంతో నార్త్ ఆడియన్స్‌కి బాగా దగ్గరయ్యాడు. ఇప్పుడు అల్లు అర్జున్ సినిమా అంటే.. బాలీవుడ్ సైతం ఆసక్తికరంగా ఎదురు చూస్తుంది. బన్నీ కూడా పాన్ ఇండియా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకోనే కథలను ఎంచుకుంటున్నాడు. తన తదుపరి చిత్రాన్ని అట్లీతో ప్రకటించాడు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వచ్చే ఏడాదిలో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. ఈ చిత్రం తర్వాత బన్నీ ఏ దర్శకుడితో సినిమా చేస్తాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం బన్నీతో సినిమా చేసేందుకు పలువురు బడా డైరెక్టర్లు లైన్‌లో ఉన్నారు.

అందులో ముందు వరుసలో ఉన్నది త్రివిక్రమ్ శ్రీనివాస్. పుష్ప 2 చిత్రం తర్వాత బన్నీ.. త్రివిక్రమ్‌తోనే సినిమా చేయాల్సి ఉంది. నిర్మాత నాగవంశీ ఈ విషయాన్ని అధికారికంగా కూడా ప్రకటించారు. అయితే అల్లు అర్జున్ సడెన్‌గా అట్లీ వైపు మొగ్గు చూపాడు. ఆ తర్వాత త్రివిక్రమ్ అదే కథతో ఎన్టీఆర్‌తో సినిమా చేస్తాడనే పుకార్లు వచ్చాయి కానీ..దీనిపై ఇప్పటికీ క్లారిటీ రాలేదు. త్రివిక్రమ్ ఆ కథను బన్నీతో చేసేందుకే ఆసక్తి చూపిస్తున్నాడట. మరోవైపు యానిమల్ తర్వాత సందీప్ రెడ్డి ప్రభాస్‌తో సినిమా ప్రకటించాడు. అదే సమయంలో అల్లు అర్జున్‌తోనూ ఓ సినిమా ఉంటుందని చెప్పాడు. ప్రస్తుతం అట్లీ సినిమాతో బన్నీ.. ప్రభాస్ స్పిరిట్ చిత్రంలో సందీప్ బిజీగా ఉన్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చే మూవీకి కాస్త టైం పట్టే అవకాశం ఉంది. అయితే త్రివిక్రమ్, సందీప్‌తో పాటు తాజాగా మరో దర్శకుడి పేరు కూడా బన్నీ ఖాతాలో చేరింది. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కూడా అల్లు అర్జున్‌తో సినిమా తీసేందుకు ఆసక్తి చూపిస్తున్నారట. ఇప్పటికే లోకేష్ కనగరాజన్ బన్నీకి కథ వినిపించాడట. వీరిద్దరి కాంబినేషన్ దాదాపు సెట్ అయినట్లేనని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. వీరితో పాటు ప్రశాంత్ నీల్, సంజయ్ లీలీ భన్సాలీ కూడా బన్నీ కోసం కథలను సిద్ధం చేసుకున్నారట. మరి వీరిలో బన్నీ ఎవరికి చాన్స్ ఇస్తారనేది కొద్ది రోజుల్లో క్లారిటీ వస్తుంది. ప్రస్తుతం బన్నీ తన ఫోకస్ అంతా అట్లీ సినిమాపైనే పెడుతున్నాడు. రూ.700 కోట్ల బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతోపాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు.

# టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన భాగ్యశ్రీ బోర్సే .. సినిమాల కంటే పెళ్లి రూమర్లే ఎక్కువ!



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశం అవుతోంది. ఇప్పటివరకు నాలుగు సినిమాలు చేసిన ఆమెకీ అన్ని ఫ్లాప్స్ వచ్చినప్పటికీ క్రేజ్ మాత్రం ఆకాశాన్నంటుతోంది. అందం, స్టైల్, యాక్టింగ్‌తో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న భాగ్యశ్రీ తాజాగా తన కెరీర్‌లో తొలి విజయాన్ని అందుకుని మళ్లీ స్పాట్‌లైట్‌లోకి వచ్చారు. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన భాగ్యశ్రీ మొదట బాలీవుడ్‌లో అడుగుపెట్టారు.తెలుగు ప్రేక్షకులకు ఆమెను పరిచయం చేసిన చిత్రం మిస్టర్ బచ్చన్. తొలి మూవీనే ఫ్లాప్ అయినా, ఆమె లుక్స్‌కు మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. తర్వాత వచ్చిన కింగ్‌డమ్ కూడా నిరాశపరిచింది. తర్వాత దుల్కర్ సల్మాన్ హీరోగా వచ్చిన కాంతలో నటించిన ఆమె, లుక్స్‌కు మంచి ప్రశంసలు అందుకున్నా ఆ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద నిలదొక్కుకోలేదు. అయితే మొదటి నుండి బాగానే కష్టపడిన సక్సెస్ రాలేదు. ఎట్టకేలకి ఇప్పుడు భాగ్యశ్రీకి మొదటి సక్సెస్ దక్కింది. రామ్ పోతినేని హీరోగా వచ్చిన ఆంధ్రా కింగ్లో ఆమె మహాలక్ష్మి పాత్రలో నటించి ప్రేక్షకులను మెప్పించింది. రెట్రో లుక్‌లో అచ్చం తెలుగమ్మాయిలా కనిపించిన భాగ్యశ్రీపై ప్రశంసలు వెల్లువెత్తాయి. కాగా, రామ్‌తో ఆమె కెమిస్ట్రీ కూడా సినిమాకి పాజిటివ్‌గా మారింది. ఇదిలా ఉండగా, సోషల్ మీడియాలో భాగ్యశ్రీ పెళ్లి గురించి అకస్మాత్తుగా చర్చ మొదలైంది. రామ్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నారన్న రూమర్స్ కొంతకాలంగా నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్రమంలో ఆంధ్రా కింగ్ ప్రమోషన్స్‌లో రామ్, భాగ్యశ్రీ స్పందించారు. మేము కేవలం మంచి స్నేహితులు మాత్రమే అని స్పష్టంగా చెప్పినా రూమర్లు మాత్రం ఆగలేదు. అయితే కొందరు నెటిజన్స్ "ఇప్పుడే పెళ్లి ఎందుకు?" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పుడే కెరీర్ సెట్ అవుతున్న సమయంలో పెళ్లి చేస్తే ఇబ్బందులు రావచ్చు అని అంటున్నారు. అనవసర చర్చలు ఆపండి అని సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు. మొత్తం మీద అనేక రూమర్స్ నడుమ భాగ్యశ్రీ బోర్సే ప్రస్తుతం కెరీర్‌పై ఫోకస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె పెళ్లి గురించి వస్తున్న చర్చలు, రూమర్లు వాస్తవానికి దూరంగా ఉన్నాయని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# ఆరు నెలలు ప్రభాస్‌ను దాచేస్తున్న సందీప్ వంగా? 'స్పిరిట్' లుక్ కోసమేనా!



ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రానున్న మోస్ట్-అవైటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం 'స్పిరిట్' గురించి ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఇటీవల మొదలవ్వగా, దర్శకుడు సందీప్ వంగా ప్రభాస్ లుక్ విషయంలో అత్యంత గోప్యత పాటిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం 'స్పిరిట్' సినిమాలోని ప్రభాస్ పాత్ర లుక్‌ను అభిమానులకు సర్‌ప్రైజ్‌గా ఉంచాలని సందీప్ వంగా గట్టిగా నిర్ణయించుకున్నారు. అందుకే, ఈ లుక్ లీక్ అవ్వకుండా ఉండేందుకు, రాబోయే ఆరు నెలల పాటు ప్రభాస్‌ని పబ్లిక్ ఈవెంట్స్‌కు దూరంగా ఉండాలని ఆయన కోరినట్లు సమాచారం. పబ్లిక్ ఈవెంట్లు, ఎయిర్‌పోర్ట్‌లలో ప్రభాస్ కనిపిస్తే, ఆయన లుక్‌ను అభిమానులు లేదా మీడియా ఫొటోలు తీసే అవకాశం ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, కొన్ని నెలల పాటు ఎలాంటి ప్రచార కార్యకలాపాలు లేదా బహిరంగ కార్యక్రమాలకు హాజరు కాకూడదని ప్రభాస్, సందీప్ వంగా నిర్ణయించుకున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నిర్ణయం ప్రభాస్ అభిమానులను కొంత నిరాశపరిచినా సందీప్ వంగా ప్రభాస్‌ను ఏ విధంగా ప్రెజెంట్ చేయబోతున్నారో చూడాలనే ఉత్సాహం మాత్రం వారిలో ఎక్కువగా ఉంది. 'స్పిరిట్' చిత్రంలో త్రిప్తి దిమ్రీ కథానాయికగా నటిస్తుండగా, వివేక్ ఒబెరాయ్, ప్రకాశ్ రాజ్, కాంచన ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రం 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

# ప్రభాస్ 'స్పిరిట్'లో కాజోల్ దేవగణ్?



పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'స్పిరిట్'. ఈ చిత్రం మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ఇటీవల పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుటుం డగా.. ఈ ప్రాజెక్ట్ గురించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం జోరుగా వినిపిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ కాజోల్ దేవగణ్ కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. 'స్పిరిట్' చిత్రంలో మొదట హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ నటి కరీనా కపూర్ పేరు వినిపించినప్పటికీ, ఆమె ఆ రూమర్‌లను ఖండించారు. ఇప్పటికే ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రీ ఎంపికయ్యారు. తాజాగా అందిన సమాచారం ప్రకారం, 'స్పిరిట్'లో ఒక శక్తివంతమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ నటి కాజోల్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. కాజోల్‌కి కూడా స్క్రిప్ట్ బాగా నచ్చిందని ఆమె ఈ ప్రాజెక్ట్‌లో భాగమవడానికి పాజిటివ్‌గా స్పందించినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వార్త నిజమైతే, 'స్పిరిట్' కాజోల్‌కు మొదటి తెలుగు సినిమా కానుంది. ఆమె ఇంతకుముందు కొన్ని తమిళ చిత్రాలలో నటించినప్పటికీ, తెలుగులో ఇప్పటివరకు నటించలేదు. కాజోల్ లాంటి నటి 'స్పిరిట్' టీంలో చేరితే, ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత బలం, క్రేజ్ వస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం ఈ వార్తపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

Publisher, printer and Owner P. Ramanjaneya Prasad, Government Hospital back SIDE Singanamala (Mandal) Ananthapuram (District)- AP, Printing at LAKSHMI OFFSET Printers, D.NO: 12-3-195, 5th cross SAINAGAR Beside Veterinary Hospital Ananthapuram, Published at P. Ramanjaneya Prasad Government Hospital Back Side Singanamala (Mandal) Ananthapuram (District)- RNI Reg NO: APTEL/2024/86898 ,AP, Editor P.Ramanjaneya Prasad ph:9494900294